


# మన జనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి...

తెలుగు దినపత్రిక

సంపుటి : 6 | సంచిక : 49 | పేజీలు : 8 | వెల : రూ.2/- మంగళవారం 17 మార్చి 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం

- గంట ముందుగానే కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు
- అర గంట ముందుగానే లోపలికి అనుమతి
- క్షుణ్ణంగా పరిశీలించి లోపలికి అనుమతి
- విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేశ్



**అమరావతి,మన జనప్రగతి మార్చి 16:** ఎపిలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సోమవారం నాడు ప్రారంభం అయ్యాయి. గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు

మిగతా2లో...

## పొట్టి శ్రీరాములు త్యాగం నేటి తరానికి స్ఫూర్తి

- నివాళి అర్పించిన హోంమంత్రి అనిత



**అనకాపల్లి,మన జనప్రగతి మార్చి 16:** మహానుభావుడు, త్యాగశీలి అమరజీవి పొట్టి శ్రీరాములు అని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం, స్ఫూర్తి యావత్ తెలుగు జాతికి ఆదర్శమని తెలిపారు. నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో

మిగతా2లో...

## ఒక మనిషి త్యాగం.. ఒక జాతి గౌరవం

నివాళి అర్పించిన మంత్రి లోకేశ్



**అమరావతి,మన జనప్రగతి మార్చి 16:** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా అమరావతి లోని శాఖమూరులో 58 అడుగుల ఎత్తైన భారీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు


మిగతా2లో...

## పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ

# ఓ చరిత్ర

- స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం
- అహింసా మార్గంలో ఆంధ్ర రాష్ట్ర సాధనకు కృషి
- 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం
- అమరావతిలో ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు





**అమరావతి,మన జనప్రగతి మార్చి 16:** అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఒక చరిత్ర అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం చేశామని చెప్పారు. అహింసా మార్గంలో ఆయన ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాముల త్యాగం ఈ తరం వాళ్లు తెలుసుకోవాలన్నారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో అమరజీవి పొట్టి శ్రీరాముల

మిగతా2లో...

## తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం

# అమరజీవి పొట్టి శ్రీరాములు

- నివాళి అర్పించిన డిప్యూటి సిఎం పవన్



**అమరావతి,మన జనప్రగతి మార్చి 16:** తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మద్రాస్ ప్రెసిడెన్సీలో తెలుగు ప్రజల ఇబ్బందులను ఆయన గుర్తించి.. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళిగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయన 125వ జయంతి సందర్భంగా అమరావతిలోని శాఖమూరులో ఈ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో

మిగతా2లో...

## సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే..

- అన్ని సమస్యలపై అవగాహనతో సిద్ధం కావాలి
- ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలతో సిద్ధంగా ఉండాలి
- సిఎల్పీ సమావేశానికి కొందురు డుమ్మాపై సీరియస్
- గవర్నర్ ప్రసంగం మనకు రోడ్ మ్యాప్ లాంటిది
- కెసిఆర్ హయాంలో విపక్షానికి మాట్లాడే సమయం ఇవ్వలేదు
- సిఎల్‌పి సమావేశంలో సిఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు







## మోడీకి దాసోహమన్న జగన్: షర్మిల




## వివేకా హత్య కేసులో సిబిఐ కోర్టు విచారణ

- 19వతేదీ లోపు అఫిడవిట్ ఫైల్ చేయాలని ఆదేశం

## గ్యాస్ బ్లాక్ మార్కెట్‌పై

# కఠిన చర్యలు

- నిల్వలను సక్రమంగా పంపిణీ చేయాలి
- డీలర్లతో సమావేశంలో చంద్రబాబు ఆదేశం




**అమరావతి,మన జనప్రగతి మార్చి 16:** గ్యాస్ బ్లాక్ మార్కెట్ తరలకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. నిల్వలను సక్రమంగా సరఫరా చేయాలని సూచించారు. ఎల్పీజీ నిల్వలు, బుకింగ్, సరఫరాపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సమావేశానికి వివిధ గ్యాస్ సరఫరా కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ప్రస్తుతం 17,209 టన్నుల ఎల్పీజీ స్టాక్ అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. 1154 ఏజెన్సీల నుంచి గ్యాస్ సరఫరా అవుతోందని వెల్లడించారు. సిలిండర్లు బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా తీసుకుంటున్న చర్యలపై సీఎం ఆరా తీశారు. డెలివరీ సమయంలో దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. అన్న క్యాంటీన్ల కిచెన్లకు గ్యాస్ సరఫరాపై ఆరా తీశారు. సరఫరాపై ప్రజల్లో గందరగోళం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చంద్రబాబు తెలిపారు. సిలిండర్ డెలివరీ సమయాన్ని సాధారణ పరిస్థితికి తీసుకురావాలని ఆదేశించారు. ఎల్పీజీ సరఫరా, నిల్వలు, బుకింగ్‌ను నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఆస్పత్రులు, బడులు, ఆలయాలకు

మిగతా2లో...

## యుద్ధం ఆగదు..

# కాల్పులు విరమించం


● అది అమెరికా కోరిక ● శత్రువు మళ్లీ యుద్ధం మాట ఎత్తకూడదు ● అదే మా లక్ష్యం ● టెహ్రాన్ హెచ్చరిక ● ధ్యప్రాచ్యంలో మళ్లీ మంటలు.. ఆగని యుద్ధం ● చిన్నారుల మరణాలపై ఇరాన్ ఆగ్రహం ● ప్రపంచం ఆందోళన



**అమెరికా ,మన జనప్రగతి మార్చి 16:** అమెరికా ఇజ్రాయెల్ దళాలు ఇరాన్ అంతటా దాడులను ముమ్మరం చేశాయి, టెహ్రాన్, హమదాన్ , ఇస్ఫహాన్ వంటి నగరాలపై దాడి చేశాయి, ఇక ఇరాన్ ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకుని ఎదురు దాడి కొనసాగుతుండగా, అనేక ఇజ్రాయెల్ నగరాల్లో నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఇంతలో, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి, కాల్పుల విరమణ

మిగతా2లో...

## నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం





మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
17-03-2026

# పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఓ చరిత్ర

(మొదటి పేజీ తరువాయి)

58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, టీజీ భరత్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తుళ్లూరు సమీపంలో 6.8 ఎకరాల్లో నిర్మిస్తున్న స్మృతివనంలో అమరజీవి 125వ జయంతి వేడుకలను భారీస్థాయిలో నిర్వహించడానికి ఆర్యవైశ్య సంఘాలు, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. పొట్టి శ్రీరాములు అందరివాడని భావించి.. ప్రతి ఒక్కరూ ఈ విగ్రహావిష్కరణ కోసం కృషి చేశారన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి పూర్తయితే ఈ విగ్రహం మరింత అద్భుతంగా కనిపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. స్ఫూర్తికి మారు పేరు ఆర్యవైశ్య సంఘమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో పొట్టి శ్రీరాములు పనిచేశారని తెలిపారు. అలాగే అనేక సామాజిక ఉద్యమాల్లో ఆయన భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసి రాష్ట్రాన్ని సాధించి పెట్టారని చెప్పారు. ఇక రాజధాని అమరావతి నిర్మాణంలో ఎంతోమంది రైతుల త్యాగం ఉందన్నారు. రాజధాని నిర్మాణానికి 29 వేల మంది రైతులు.. 33 వేల ఎకరాల భూమి ఇచ్చారని గుర్తు చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భారీ ల్యాండ్ పూలింగ్‌కు సహకరించారని వివరించారు. రాజధాని లేని రాష్ట్రంలో వైసీపీ.. మూడు ముక్కలాట ఆడిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిని గత పాలకులు స్మశానం అని అవహేళన చేశారని తెలిపారు. పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల ఆయన భారీ విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. 6 నెలల్లో మొదటి దశ పనులు పూర్తి చేశారని వివరించారు. రెండో దశ పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ విగ్రహం కోసం 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ వినియోగించారని సీఎం చంద్రబాబు చెప్పారు.గత ప్రభుత్వం పాలనతో బ్రాండ్ దెబ్బతిన్నదని.. తెలుగు జాతి ఇబ్బంది పడిందని గుర్తించి తాను, పవన్ కళ్యాణ్ ఇద్దరం కలసి నిలబడి.. బీజేపీతో కలిసి కూటమిగా జత కట్టామని వివరించారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసిందన్నారు. 2027 గోదావరి పుష్కరాలకంటే ముందు పోలవరాన్ని జాతికి అంకితం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అమరావతిని మూడు ఏళ్లలో ఒక స్థాయికి తీసుకు వస్తామని స్పష్టం చేశారు. అమరావతిలో ఖర్చు ప్రభుత్వం డబ్బు కాదని.. ఇది ల్యాండ్ మానిటైజేషన్ ప్రాజెక్ట్ అని ఏపీ సీఎం వివరించారు. అమరావతి వల్ల సంక్షేమం సక్రమంగా జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మొన్నటి వరకూ ఆర్య వైశ్యులు వ్యాపారాలు చేసుకోవాలన్నా భయపడుతూ చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. రూ. 10 సంపాదిస్తే అందులో రూ.2 దానం చేసేది ఆర్య వైశ్య కులమని తెలిపారు. ఆర్య వైశ్యులను అనేక విధాలుగా పిలుస్తారని.. అందరిని అదే పేరుతో పిలచేలా త్వరలోనే జీవో జారీ చేస్తామని ప్రకటించారు. పొట్టి శ్రీరాములకు నిజమైన నివాళి ఇవ్వడమంటే.. ఏపీని నెంబర్ వన్‌గా నిలపడమేనని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే..

**హైదరాబాద్,మన జనప్రగతి మార్చి 16:** శాసనసభ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని పార్టీ ఎమ్మెల్యేలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వివిధ అంశాలపై ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని, వారికి మంత్రులు సమయమివ్వాలని సూచించారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సమావేశమైంది. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలపై సమాధానం ఇచ్చేందుకు పూర్తి సమాచారం దగ్గర ఉంచుకోవాలన్నారు. ఏదో ఒక సాకుతో సభ్యులు సభకు గైర్హాజరు కావొద్దన్నారు. సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై సీఎం సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని ప్రశ్నించారు. మీడియాతో చిట్‌చాట్‌లు చేయవద్దన్నారు. ప్రజా ప్రభుత్వంలో మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నామని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రాధాన్యం, భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా తన ప్రసంగంలో వివరించారని తెలిపారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రభుత్వానికి రోడ్ మ్యాప్ లాంటిదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించాల్సిన సమయం అయిపోయిందని అన్నారు. ప్రభుత్వ భవిష్యత్ ప్రణాళికలు, ప్రజలకు ఏం చేయబోతున్నామనే విషయంపై దృష్టి సారించాలని సూచించారు. సభలో మాట్లాడే అంశాలపై ప్రభుత్వ విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. సభలో చర్చ పక్కదారి పట్టకుండా, సభా సమయం వృథా కాకుండా సమర్థవంతంగా నడిపేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. కేసీఆర్ హయాంలో.. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడటానికి తమకు సమయం ఇవ్వలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. సీఎల్పీ నేతగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు, జానారెడ్డికి కూడా మైక్ ఇవ్వలేదని ఆగ్రహించారు. సెషన్ మొత్తం సస్పెండ్ చేసి ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు తనను సభకు రాకుండా చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో హాజరు విషయంలో ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం వహించొద్దని హుకుం జారీ చేశారు. మహిళా శాసన సభ్యులు హాజరుతో పాటు చర్చల్లో పాల్గొనాలని మార్గనిర్దేశర చేశారు. సభా చర్చల్లో మహిళా సభ్యుల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఇది మన ప్రభుత్వం.. ఇప్పుడు మనం వేసుకునే రోడ్ మ్యాప్‌నే వచ్చే ఎన్నికలకు అజెండా అవుతుందని అన్నారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై ఫోకస్ పెట్టాలని ఆదేశించారు. 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.అసెంబ్లీ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర రాష్ట్రాల్లో పర్యటించి పలు సమస్యలు, ఆయా ప్రభుత్వ విధానాలను అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. రాజకీయాల్లో వ్యక్తిగత డ్యామేజీ ఉండదని.. ఆది వ్యవస్థ మొత్తాన్ని డ్యామేజ్ చేస్తోందని అన్నారు. వ్యవస్థను నిలబెట్టుకుంటేనే రాజకీయాల్లో మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్‌లోనే అందరూ స్పందించాలని సూచించారు.

# యుద్ధం ఆగదు.. కాల్పులు విరమించం


(మొదటి పేజీ తరువాయి)

చర్చలు ఇరాన్ కోరుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాదనను ఇరాన్ విదేశాంగ మంత్రి తోసిపుచ్చారు, తక్షణ ఉద్రిక్తతను తగ్గించే అవకాశం లేదని ఇరాన్ ఆలోచనను సూచిస్తోంది.అదే సమయంలో, ఇజ్రాయెల్ దక్షిణ లెబనాన్‌పై కొత్త దాడులను ప్రారంభించింది, సరిహద్దులో ట్యాంకులు దళాలను మోహరించింది. లెబనాన్‌లో మరణాల సంఖ్య 850కి పెరిగింది, వీరిలో 100 మందికి పైగా చిన్నారులు ఉన్నారు. పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య, ప్రపంచ మార్కెట్లకు భరోసా ఇచ్చే ప్రయత్నంగా కనిపించే విధంగా, ఇరాన్‌తో యుద్ధం "రాబోయే కొన్ని వారాల్లో" ముగియాలని తాను ఆశిస్తున్నట్లు అమెరికా ఇంధన కార్యదర్శి క్రిస్ రైట్ అన్నారు.ఈ ప్రాంతం అంతటా వివాదం కూడా విస్తరించింది. యుఎస్ దౌత్య మిషన్ ఉన్న బాగ్దాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని రాకెట్లు డ్రోన్లు లక్ష్యంగా చేసుకున్నాయి -- బహ్రెయిన్, కువైట్, ఖతార్ సౌదీ అరేబియా డ్రోన్లు క్షిపణులను అడ్డగించాయని నివేదించాయి. పొరుగు దేశాలు తమ పౌరులపై దాడులను ప్రోత్సహిస్తున్నాయని ఇరాన్ ఆరోపించింది. అమెరికా దళాలకు ఆతిథ్యం ఇస్తున్న కొన్ని పొరుగు దేశాలు ఇరాన్‌పై దాడులను ప్రోత్సహిస్తున్నాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ఆరోపించారు.ఇజ్రాయెల్ యునైటెడ్ స్టేట్స్ నిర్వహించిన ఉమ్మడి దాడుల్లో 200 మందికి పైగా పిల్లలతో సహా వందలాది మంది ఇరానియన్ పౌరులు మరణించారని అరాఘ్చి అన్నారు.కొన్ని పొరుగు దేశాలు తమ భూభాగాన్ని దాడులకు ఉపయోగించుకోవడానికి అనుమతించడం ద్వారా ఇరానియన్ల హత్యను కూడా ప్రోత్సహిస్తున్నాయని ఆయన ఆరోపించారు. తమ దేశాల వైఖరులను వెంటనే స్పష్టం చేయాలి" అని ఆయన జోడించారు. యుద్ధం ముగియాలి కాబట్టి శత్రువులు మళ్లీ అలాంటి దాడులకు ప్రయత్నించకూడదు, ప్రస్తుత సంఘర్షణ భవిష్యత్తులో తన ప్రత్యర్థులు ఇలాంటి దాడులకు ప్రయత్నించకుండా నిరోధించే విధంగా ముగియాలని అన్నారు.విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి మాట్లాడుతూ, కాల్పుల విరమణకు వ్యతిరేకంగా టెహ్రాన్ వైఖరి అంటే అది యుద్ధాన్ని కోరుకుంటున్నట్లు కాదు, కానీ వివాదం నిర్ణయాత్మకంగా ముగియాలని అన్నారు. "మేము కాల్పుల విరమణ కోరుకోవడం లేదని చెప్పడానికి కారణం మనం యుద్ధాన్ని కోరుకుంటున్నాం కాబట్టి కాదు, ఈసారి ఈ యుద్ధం మన శత్రువులు ఈ దాడులను పునరావృతం చేయాలని ఎప్పుడూ అనుకోని విధంగా ముగియాలి" అని అరఘ్చి అన్నారు.ఇరాన్ కొత్త సుప్రీం నాయకుడు మోజ్తాబా ఖమేనీ తన దివంగత తండ్రి నియమించిన అధికారులు కొత్త నియామకాలు అవసరం లేకుండా తమ పదవుల్లోనే ఉండాలని ఆదేశిస్తూ లిఖితపూర్వక ఉత్తర్వు జారీ చేశారు.నాయకత్వ మార్పు తర్వాత కొంతమంది అధికారులు వారి స్థితి గురించి వివరణ కోరిన తర్వాత ఈ ఉత్తర్వు వచ్చింది. "అమరవీరుడు నేరుగా నియమించిన సంస్థల కొంతమంది మేనేజర్లు అధికారుల నుండి విచారణల తరువాత, వారిలో ఎవరికీ ప్రస్తుతానికి నియామకాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం లేదని నేను ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను" అని సోమవారం విడుదల చేసిన డిక్రీ పేర్కొంది.ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి సోమవారం మాట్లాడుతూ, ఖా ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో వందలాది మంది ఇరానియన్ పౌరులు మరణించారని, వీరిలో 200 మందికి పైగా చిన్నారులు ఉన్నారని, కొన్ని పొరుగు దేశాలు దాడులకు వీలు కల్పించాయని ఆరోపించారు.

## వివేకా హత్య కేసులో సిబిఐ కోర్టు విచారణ

**హైదరాబాద్,మన జనప్రగతి మార్చి 16:** సోమవారం సీబీఐ ప్రత్యేక కోర్టులో మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుపై విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను నిందితులకు అందజేశామని సీబీఐ అధికారులు కోర్టుకు తెలిపారు. ఇదే సమయంలో నిందితుల తరపు లాయర్లకు కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. సీబీఐ నుంచి కేసు వివరాలు అందినట్లు అఫిడవిట్ ఫైల్ చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ నెల 19వ తేదీ లోపు అఫిడవిట్‌ను సమర్పించాలని స్పష్టం చేసింది. కేసులో తదుపరి న్యాయ ప్రక్రియలు కొనసాగేందుకు అవసరమైన పత్రాలను సమయానికి దాఖలు చేయాలని కూడా కోర్టు సూచించింది. నిందితుల నుంచి అఫిడవిట్లు వచ్చిన అనంతరం తదుపరి దశలో విచారణ కొనసాగిస్తామని పేర్కొంది. తదుపరి విచారణను బుధవారానికి సీబీఐ కోర్టు వాయిదా వేసింది. దీంతో వివేకా హత్య కేసు విచారణలో మరిన్ని పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని అభిప్రాయ పడుతున్నారు. రోవైపు వివేక హత్య కేసుపై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పలు వ్యాఖ్యలు చేశారు. 'వివేకా కేసులో సునీత పోరాటం న్యాయం కోసమేనా?. ఆమె ప్రతిసారి కోర్టుకు వెళ్తూ దర్యాప్తును అడ్డుకుంటున్నారు. మేము నిర్దోషులం అని నిరూపించుకుంటాం. సీబీఐ, కోర్టును విమర్శించేలా సునీత మాట్లాడారు. గుండెపోటు స్టోరీ పుట్టించిందే సునీతా రెడ్డి. వివేకా వేరే సంబంధాల గురించి దస్తగిరి చెప్పినా... ఆ కోణంలో దర్యాప్తు చేయడం లేదు' అని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నాడు.

## నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం






**హైదరాబాద్ ,మన జనప్రగతి మార్చి 16:** ప్రజాకవి, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని కేంద్రం ప్రకటించింది. కోవిడ్-19 సమయంలో సమాజంలోని వేదన, భయం, మానవీయ కోణాలను వ్యక్తపరుస్తూ సిధారెడ్డి రచించిన 'అనిమేష' గ్రంథానికి గాను ఈ అవార్డు ప్రకటించినట్లు అకాడమీ తెలిపింది. ఈ నెల 31న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాలకు చెందిన కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు , ప్రధాన అడ్మిన్ కవయిత్రి అయిత అనిత, మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మి, ములస్తం లావణ్య, కటుకం కవిత, మాడిశెట్టి శ్రీనివాస్, ఓదెల గంగాధర్, డా. శ్యామ్ సుందర్, రుద్రాంగి కమల, రుద్ర మాణిక్యం తదితరులు హర్షం వెలిబుచ్చారు.

# ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

చేరుకోవాలని విద్యా శాఖ అధికారులు సూచించడంతో గంట ముందుగానే విద్యార్దులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్దులను వారి తల్లి తండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు వెంట వచ్చి పరీక్ష కేంద్రాలకు తీసుకొచ్చారు. బస్సులో, ఆటోల్లో, బైక్ లు మీద తల్లి తండ్రులు, ప్రైవేటు స్కూళు యాజమాన్యాలు విద్యార్దులను పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు హాల్ టికెట్స్ నెంబర్ ఆధారంగా రూం కేటాయింపు చూసుకున్నారు. అనంతరం ఆరగంట ముందు విద్యార్దులను పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించారు. విద్యార్దులు దగ్గర ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఉన్నాయా అనేది చెక్ చేసి పరిశీలించి లోపలికి పంపించారు. బాలురకు పురుషులు, బాలికలకు స్త్రీ సిబ్బంది చెక్ చేసి లోపలికి అనుమతించారు. రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఏప్రిల్ 1వ తేదీతో ఈ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో 10 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. ఈ పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. విద్యార్థుల హాల్ టికెట్ చూపించి, ఆర్టీసీ బస్సుల్లో పరీక్షా కేంద్రాలకు ఉచితంగా చేరుకోవచ్చు. ఈ ఏడాది మొత్తం 6,40,916 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు.విద్యార్దులు వెంట వచ్చిన తల్లి తండ్రులు,ఉపాద్యాయులు స్నేహితులు బెస్ట్ ఆఫ్ లక్ చెబుతూ వారికి దైర్యం చెబుతూ శుభాకాంక్షలు తెలియజేసారు. పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఏ మాత్రం ఒత్తిడికి గురికావద్దు. ప్రశాంతంగా ఉండండి అంటూ విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. ఈ పరీక్షల్లో 100 శాతం మీ ప్రతిభను ప్రదర్శించే సమయం ఇదని విద్యార్థులకు మంత్రి సూచించారు. ప్రణాళికాబద్ధంగా పరీక్షలు రాయండంటూ వారికి ఆయన స్పష్టం చేశారు. విజయం మీదే. ఆల్ ది బెస్ట్ అంటూ వారికి మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా 10వ తరగతి విద్యార్థులకు మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు.

# పొట్టి శ్రీరాములు త్యాగం నేటి తరానికి స్ఫూర్తి

(మొదటి పేజీ తరువాయి)

హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం అనిత మాట్లాడుతూ.. 58 రోజుల కఠోర ఉపవాస దీక్ష అనంతరం పొట్టి శ్రీరాములు తుది శ్వాస విడిచారన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ అని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజల కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా వదిలిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని హోంమంత్రి కొనియాడారు. పొట్టి శ్రీరాములు త్యాగానికి ప్రతీకగా ప్రజా రాజధాని అమరావతిలో అమరజీవి 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. ఆ మహనీయుని ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని హోంమంత్రి అనిత పిలుపునిచ్చారు.

# ఒక మనిషి త్యాగం ..ఒక జాతి గౌరవం

(మొదటి పేజీ తరువాయి)

ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను 'ఉస్తాద్ భగత్ సింగ్' అని మంత్రి సంబోధించారు. 'ఒక మనిషి త్యాగం ఒక జాతి గౌరవం. ఒక మనిషి మరణం ఒక రాష్ట్రం' అని అమరజీవి త్యాగాన్ని స్మరించుకున్నారు. 'అమరజీవి... చిరంజీవి' అని పేర్కొన్నారు. ఈ విగ్రహానికి 'ఏపీ ఆత్మగౌరవం స్టాట్యూ ఆఫ్ సాక్రి÷ల్గ÷స్' అనే పేరు పెట్టాలని కోరినట్లు లోకేశ్ తెలిపారు. యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్య సోదరులను కలసి హామీ ఇచ్చానని.. 'అమరావతిలోనే పొట్టి శ్రీరాములు విగ్రహం పెడతామని చెప్పి.. చేసి చూపించాం' అని మంత్రి గుర్తుచేశారు. ఒక రోజు ఉపవాసం చేయాలంటే ఇబ్బంది పడతామని... కానీ తెలుగు ప్రజల కోసం, జాతి కోసం పొట్టి శ్రీరాములు దీక్ష చేశారన్నారు. ఈ చరిత్రను భావితరాలు గుర్తుపెట్టుకునే విధంగా ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేశామని వెల్లడించారు. అనుకున్న సమయానికి విగ్రహం సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. ఆర్యవైశ్య సోదరులను ఆదర్శంగా తీసుకోవాలని సీఎం క్యాబినెట్‌లో చెప్పానని లోకేశ్ పేర్కొన్నారు. దళితులకు ఆలయ ప్రవేశం కోసం అమరజీవి కృషి చేశారని తెలిపారు. ఆయన స్ఫూర్తితోనే యువగళం పాదయాత్ర చేశానని చెప్పుకొచ్చారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం మొదటి అడుగు ఆయనే వేశారన్నారు. పొట్టి శ్రీరాములు పేరుతో ఒక కాయిన్ రిలీజ్ చేయాలని కోరానని.. కేంద్రంతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం.. అమరజీవి పొట్టి శ్రీరాములు

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ సహా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నాయకులు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. పొట్టి శ్రీరాములు మన గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహానుభావుడని అన్నారు. స్వాతంత్ర్య సమర కాలంలో మహాత్మా గాంధీ 'నా వెంట 11 మంది ఉంటే దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలను' అన్న మాటలను గుర్తుచేశారు. అలాంటి మహనీయుల త్యాగాల వల్లే మనకు స్వేచ్ఛ లభించిందని ఆయన తెలిపారు. తాను పొట్టి శ్రీరాములు గారిని ప్రత్యక్షంగా కలిసే అవకాశం పొందలేదని, అయితే వారి కుటుంబ సభ్యులను చూడటం ద్వారా వారి త్యాగాలను గుర్తు చేసుకునే అవకాశం లభించిందని పవన్ కళ్యాణ్ అన్నారు. అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మోడీకి దాసోహమన్న జగన్: షర్మిల

**ఆమదాలవలస,మన జనప్రగతి మార్చి 16:**ప్రధాని నరేంద్ర మోదీకి వైకాపా అధినేత జగన్‌మోహన్ రెడ్డి బానిసగా మారారని పీసీసీ చీఫ్ వై.ఎస్. షర్మిల అన్నారు. ఆముదాలవలస నియోజకవర్గం, కొర్లకోట గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసే నివాళులర్పించారు. అనంతరం ప్రజల నుంచి వినతుల స్వీకరించారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి జెడీ శీలం, కిల్లి కృపారాణి, శ్రీకాకుళం జిల్లా సీపీసీ అధ్యక్షులు సనపల అన్నాజీరావుతోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్యాస్ బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బంది రాకుండా చూడాలని చెప్పారు. ఎల్పీజీ వినియోగం తగ్గించుకునేలా హోటల్ సంఘాలతో మాట్లాడాలని పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటకకు మరిన్ని కేటాయింపులు జరపనున్నట్లు అధికారులు వెల్లడించారు. పైప్‌లైన్, ఇండక్షన్ స్టవ్స్ అందుబాటులోకి తెచ్చే అంశం పరిశీలించాలని సీఎం వారికి సూచించారు.

# ప్రశాంత వాతావరణంలో పదవతరగతి పరీక్షలు

**● విద్యార్థులు ఎటువంటి వత్తిళ్లకు లోనవ్వకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయండి: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.**



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మార్చి 16:–** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.సోమవారం ఉదయం స్థానిక ఏ క్యాంప్ లోని ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల తీరును కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన వసతులు మరియు పరీక్షల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు.వేసవి దృష్ట్యా విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, గదుల్లో వెలుతురు, ఫ్యాన్లు సరిగ్గా ఉండేలా చూడాలని విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. ఇన్విజిలేటర్లు తమ విధులను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని, అనధికార వ్యక్తులు పరీక్షా కేంద్రాల పరిసరాల్లోకి రాకుండా చూడాలని కలెక్టర్ బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందిని ఆదేశించారు.160 పరీక్ష కేంద్రాలలో ప్రశాంత వాతావరణలో పరీక్షలు జరిగేలా గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ ను ఆదేశించారు.కర్నూలులోని శ్రీ చైతన్య పాఠశాల పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న షేక్ అన్వర్ బాషా మృతి చెందడం పట్ల కలెక్టర్ తీవ్ర దిగ్భ్రాంతిని,సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కలెక్టర్ భగవంతుడిని ప్రార్థించారు.

# వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**● ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 102 ఫిర్యాదులు**



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మార్చి 16:–**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు.కర్నూల్ కొత్తపేటలో ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 102 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా,సిఐలు శివ శంకర్, శ్రీనివాసనాయక్ లు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మార్చి 16:–** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు సోమవారం నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన పదోతరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు.జిల్లాలో జరుగుతున్న పదవ పరీక్ష కేంద్రాల ను డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు , పోలీసు సిబ్బంది తనిఖీ చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మొబైల్ ఫోన్లు ,ఎలక్ట్రానిక్ పరికరాలు, తీసుకురాకుండా కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించారు. అలాగే ప్రశ్నపత్రాల రవాణా భద్రతా పరంగా ప్రత్యేక ఎస్కార్ట్ ఏర్పాటు చేశారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున గుంపులు గుంపులుగా ఎవరు ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

# తరుగు నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**● పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ**

**రాయచోటి మన జనప్రగతి మార్చి 16:–**రాయచోటి పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని మాసాపేటకు చెందిన టీడీపీ నాయకుడు తరుగు నాగరాజు ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఫారెస్ట్ డైరెక్టర్ రెడ్డి యాదవ్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోల్ రెడ్డి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



# అమరజీవి త్యాగం – యువతకు స్ఫూర్తి: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.

**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మార్చి 16:–**పొట్టి శ్రీరాములు జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అన్నారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు మార్చి 16, 1901న జన్మించారన్నారు. ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం అంతా మద్రాసులో జరిగిందన్నారు.ముంబైలో శానిటరీ ఇంజనీరింగ్ కోర్సు పూర్తి చేసిన తర్వాత, సుమారు నాలుగేళ్ల పాటు గ్రేట్ ఇండియన్ పెనిన్సులా రైల్వేలో ఉద్యోగం చేశారన్నారు. 1922లో తన బిడ్డ మరియు భార్య చనిపోయిన తర్వాత, ఆయన తన జీవితాన్ని సామాజిక సేవకు అంకితం చేశారన్నారు. గాంధీజీ బోధనలకు ప్రభావితులై సబర్మతి ఆశ్రమంలో చేరారన్నారు. ఉప్పు సత్యాగ్రహం మరియు క్విట్ ఇండియా ఉద్యమం వంటి స్వాతంత్ర్య పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నారన్నారు. దళితుల హక్కులు మరియు దేవాలయ ప్రవేశం కోసం విశేషంగా కృషి చేశారన్నారు. ఖాదీ ప్రచారం మరియు పేదల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించారన్నారు.తెలుగు మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 1952లో చెన్నై లో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారన్నారు. 58 రోజుల సుదీర్ఘ పోరాటం తర్వాత,డిసెంబర్ 15, 1952న ఆయన అమరులయ్యారన్నారు.ప్రస్తుత యువత పొట్టి శ్రీరాములు త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. రాజధాని అమరావతిలో 58 అడుగుల పొట్టి



శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసి జాతికి అంకితం చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పొట్టి శ్రీరాములు ఆశయాలను భావితరాలకు తెలియజేయడమే ఈ విగ్రహావిష్కరణ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం అన్నారు. ఆయన చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని ప్రభుత్వానికి ఒక చిన్న విన్నపం చేయడం జరిగిందన్నారు.మన భావితరాల పిల్లలకు స్వాతంత్ర్య సమరయోధులు ఎంతమంది ఉన్నారు, మన రాష్ట్రం కోసం, దేశం కోసం ఎంతమంది ప్రాణ త్యాగాలు చేశారు అనేది కూడా చెప్పాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు గౌరవిస్తూ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషం అన్నారు. వాళ్ళ సేవల్ని ప్రజలు గుర్తుంచుకోవాలనే ఉద్దేశంతోనే ఈరోజు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన విశిష్ట సేవల గురించి బొందిల్ల కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, బెస్తా కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, ఉప్పరి కార్పొరేషన్ డైరెక్టర్ రామగిడ్డయ్య, సదర కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్.వి.ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పొట్టి శ్రీరాములు కమిటీ అధ్యక్షులు శేషగిరి శెట్టిలు కొనియాడారు. అనంతరం జిల్లాలో పొట్టి శ్రీరాములు కమిటీ తరపున అనేకమైన సేవా సామాజిక కార్యక్రమాలు చేపట్టిన ఆర్యవైశ్య సంఘం నాయకులు పొట్టి శ్రీరాములు కమిటీ అధ్యక్షులు శేషగిరి శెట్టి, డాక్టర్ రంగయ్య లలితా సంఘం జ్ఞానేశ్వర్ అమ్మ అవొపా రత్న ప్రసాద్, మారం నాగరాజు సుబ్బి స్వామి చీమకూరు రాజశేఖర్ గాయత్రి గోశాల రాజ్యలక్ష్మి పెరుమాళ్ళ దత్తయ్య ఎన్వి శ్రీనివాసులు రామచంద్రయ్య నందకిషోర్ లను జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి సన్మానం చేశారు.అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , అమరావతిలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహ ఆవిష్కరించే కార్యక్రమమును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్,ప్రజా ప్రతినిధులు,ఆర్య వైశ్య సంఘ నాయకులు తిలకించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్,సెట్కూరు సిఈఓ వేణుగోపాల్, బి సి వెల్ఫేర్ అధికారి ప్రసూన, ఈ.డి జాకీర్ హుస్సేన్, సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక,టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ,డిసిఎమ్ఎస్ చైర్మన్ నాగేశ్వర రావు,ఆర్య వైశ్య సంఘ నాయకులు శేషగిరి శెట్టి,డాక్టర్ రంగయ్య జ్ఞానేశ్వర్ అమ్మ, ఇంజనీరింగ్ కాలేజ్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయండి.. లేదంటే చావడానికి అనుమతివ్వండి.!

**● ఏడుగురు బిడ్డలతో వీధిన పడ్డ గిరిజన తల్లి దీనగాథ**

**అనంతపురం/వజ్రకరూరు మన జనప్రగతి మార్చి 16:–** "నా భర్త పోయాడు.. ఏడుగురు బిడ్డలు అనాథలయ్యారు. ఉండటానికి ఇల్లు లేదు, తినడానికి తిండి లేదు. ఆస్తి అడిగితే అత్తమామలు కొట్టి తరిమేశారు. పోలీసుల చుట్టూ తిరిగినా న్యాయం జరగలేదు. అయ్యా.. మాకు బ్రతికే దారి చూపండి, లేదంటే ఈ పిల్లాపాపలతో కలిసి చనిపోవడానికి అనుమతి ఇవ్వండి" అంటూ ఒక గిరిజన మహిళ చేసిన ఆర్తనాదం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అందరినీ కలిచివేసింది.వజ్రకరూరు మండలం ఎన్.ఎన్.పి తండాకు చెందిన హరి నాయక్‌తో రూపా నాయక్ తండాకు చెందిన పుష్పబాయికి 2015లో వివాహం జరిగింది. వివాహం జరిగిన నాటి నుంచే అత్తమామల వేధింపులు ఉన్నప్పటికీ భర్త అండతో ఆమె జీవనం సాగించింది. వీరికి ఆరుగురు ఆడపిల్లలు, ఒక బాబు కలిపి ఏడుగురు సంతానం ఉంది. అయితే 2025 డిసెంబర్‌లో భర్త హరి నాయక్ ఆకస్మికంగా మరణించడంతో పుష్పబాయి జీవితం ఒక్కసారిగా సంక్షోభంలో పడింది.భర్త మరణించిన తర్వాత ఆమెను ఆదుకోవాల్సిన అత్తమామలు ఆస్తి విషయమై అమానుషంగా ప్రవర్తించినట్లు బాధితురాలు తెలిపింది. ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని చెప్పి, పెళ్లి సమయంలో ఇచ్చిన నగదు, బంగారం, ఇల్లు తమదేనంటూ ఏడుగురు చిన్నారులతో కలిసి ఆమెను ఇంటి నుంచి గెంటివేసినట్లు పేర్కొంది. పుట్టింటి వారు కూడా నిరుపేదలు కావడంతో, పిల్లలతో కలిసి ఆమె మూడు నెలలుగా న్యాయం కోసం తిరుగుతోందని తెలిపింది.గతేడాది డిసెంబర్ నుంచి వజ్రకరూరు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగినా ఎలాంటి స్పందన లభించలేదని పుష్పబాయి ఆవేదన వ్యక్తం చేసింది. అక్కడి అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడంతో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసింది. బాధితురాలి పరిస్థితి తెలుసుకున్న ఎస్పీ వెంటనే వజ్రకరూరు ఎస్సైపై ఆగ్రహం వ్యక్తం చేసి, తక్షణమే విచారణ జరిపి పుష్పబాయికి న్యాయం చేయాలని ఆదేశించారు."నాకు న్యాయం జరిగి నా కుటుంబం




బతికేలా ప్రభుత్వం ఆదుకోవాలి. అది సాధ్యం కాకపోతే ఈ నరకం అనుభవించలేక పిల్లలతో కలిసి చనిపోవడానికి కోర్టు ద్వారా అనుమతి ఇప్పించండి" అంటూ ఆమె చేసిన విన్నపం అక్కడ ఉన్న వారిని కదిలించింది.ఏడుగురు చిన్నారుల భవిష్యత్తు కోసం ఆ తల్లి చేస్తున్న పోరాటానికి ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ గిరిజన కుటుంబానికి అండగా నిలవాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతన్న - మీకోసం కార్యక్రమం



**దేవనకొండ మన జన ప్రగతి మార్చి 16:–**దేవనకొండ మండలంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని రైతులతో కలిసి నిర్వహించడం జరిగినది. మండల వ్యవసాయ అధికారి బి ఉషారాణి మాట్లాడుతూ నీటి భద్రతపై రైతులకు అవగాహన కల్పించారు.వ్యవసాయం పై డిమాండ్ ఉన్న పంటలను పండించడం,అగ్రిటెక్ – సాంకేతికత యాప్ ను వినియోగించడం,మట్టి పరీక్ష,డ్రోన్లు,వ్యవసాయ యాంత్రీకరణ, పనిముట్లుఆహార ప్రాసెసింగ్ విలువ జోడింపు,కొత్త రకాలను ప్రోత్సహించడంప్రకృతి వైపరీత్యాలు సహజ వ్యవసాయం,బిందు సేద్యంలో ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీరసాయన ఎరువుల వినియోగం తగ్గించటం,పంటలకు గిట్టు బాటు ధరల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రంగన్న, మల్లికార్జున, వి ఏ ఏ లు కళావతి, హసీనా,టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, సొసైటీ చైర్మన్ రాజశేఖర్ గౌడ్, ఆలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగడు, మాజీ జెడ్పిటిసి ఉచ్చురప్ప, టిడిపి మండల కార్యదర్శి శాంతి కుమార్, టిడిపి నాయకులు ఆకల వీరేష్, బండ్లయ్య, రామానాయుడు, రైతులు పాల్గొన్నారు.

# ఎక్కువమంది విద్యార్థులకు ప్రయోజనం కలగాలి

**వైవీయూ వీసీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్**




**కడప మన జనప్రగతి మార్చి 16:–**విశ్వవిద్యాలయ విద్య ద్వారా రాయలసీమతో పాటు ఇతర ప్రాంతాల విద్యార్థులకు కూడా ఎక్కువగా ప్రయోజనం కలగాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ పేర్కొన్నారు.సోమవారం రెక్టార్ హాల్లో విభాగాధిపతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.నెట్, జేఆర్ఎఫ్ వంటి పరీక్షలకు విశ్వవిద్యాలయంలో ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ పోటీ పరీక్షలకు నిపుణుల ద్వారా మార్గదర్శకత్వం అందిస్తున్నామని తెలిపారు. రాయలసీమలో ఇతర విశ్వవిద్యాలయాల్లో లేని కొన్ని కోర్సులు కూడా ఇక్కడ అందుబాటులో ఉన్నాయని, ఈ సమాచారాన్ని విద్యార్థులకు చేరవేయాలని సూచించారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, ఐఐఎం వంటి ప్రముఖ విద్యాసంస్థల అధ్యాపకులతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విశ్వవిద్యాలయంలో వందమంది రెగ్యులర్ ఫ్యాకల్టీతో పాటు నాణ్యమైన పరిశోధనలు జరుగుతున్నాయని చెప్పారు.లైబ్రరీలో 50 వేలకుపైగా పుస్తకాలు, నెలకు 89 జర్నల్స్ అందుబాటులో ఉన్నాయని, ఆధునిక ప్రయోగశాలలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శాఖల వారీగా విద్యార్థుల ప్రగతిపై విభాగాధిపతులతో చర్చించారు.సమావేశంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్, డీన్లు ప్రొఫెసర్ వై.సుబ్బరాయుడు, ప్రొఫెసర్ గంగయ్య, పీఆర్ఓ డాక్టర్ పి.సరిత తదితరులు పాల్గొన్నారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
17 -03-2026

## యానాది కాలనీ సిసి రోడ్‌ను ప్రారంభించిన మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు



**సుండుపల్లి మన జనప్రగతి మార్చి 16:-** సుండుపల్లి మండల కేంద్ర పరిధిలో శారద నగర్ లో గల యానాది కాలనీ లో సీసీ రోడ్డును ప్రారంభించిన టిడిపి మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లండి యానాది కాలనీ రహదారి అస్తవ్యస్తంగా ఉందని హ రహదారికి సిసి రోడ్డు రావడం ఆ రోడ్డు టిడిపి హయాంలో వేయడం ఎంతో ఆనందంగా ఉందని అలాగే టిడిపి ప్రభుత్వం అంటేనే అభివృద్ధిని,అభివృద్ధి అంటేనే టిడిపి ప్రభుత్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇంజనీరింగ్ ఆఫీసర్ జయ సూర్య నాయక్,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరులో పది పరీక్షలు ప్రశాంతం




**చెన్నూరు మన జనప్రగతి మార్చి 16:-** మండల కేంద్రమైన చెన్నూరు లో రెండు పరీక్ష కేంద్రాలు నందు జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం మొదటిరోజు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 8 30 గంటలకే విద్యార్థులు పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు ఉత్సాహంగా కనిపించారు. ఉదయం 9:30 గంటలకు పరీక్షలు ప్రారంభంగాక మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరిగాయి. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా అధికారులు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. త్రాగునీరు. వైద్య సదుపాయం వంటివి కల్పించారు. పరీక్ష కేంద్రాల వద్ద చెన్నూరు సిఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలను మండల విద్యాశాఖ అధికారులు గంగిరెడ్డి సునీత పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ చెన్నూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 126 మంది విద్యార్థులకు గాను 125 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ఒక విద్యార్థి పరీక్షకు హాజరు కాలేదు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు 182 మంది విద్యార్థులు గాను అందరూ హాజరైనట్లు తెలిపారు.

## సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన గువ్వల శ్రీకాంత్ రెడ్డి



**శింగనమల మన జనప్రగతి మార్చి 16:-** తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సోమవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గువ్వల శ్రీకాంత్ రెడ్డి,పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గువ్వల శ్రీకాంత్ రెడ్డి సజ్జల రామకృష్ణారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలు, నియోజకవర్గ పరిస్థితులపై స్వల్పంగా చర్చ జరిగినట్లు తెలిసింది.

## వీరమల్లేశ్వర స్వామి పూజల్లో సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి మన జనప్రగతి మార్చి 16:-** రాయచోటి నియోజకవర్గంలోని గాలివీడు మండలం తూముకుంట గ్రామం ఎగువ మూలపల్లెలో నిర్వహించిన శ్రీ వీరమల్లేశ్వర స్వామి, పెద్దగొడుగు నోముల బ్రహ్మేంద్ర స్వామి వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్న 41 రోజుల పూజా వేడుకల్లో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు,టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు,గ్రామస్థులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు జాతికి శాశ్వత ప్రేరణ

**• 125వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**విజయవాడ మన జనప్రగతి మార్చి 16:-** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజయవాడ లోని క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు ప్రజల స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన పొట్టి శ్రీరాములు త్యాగం భారత చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన చేసిన నిరాహార దీక్ష, అచంచల సంకల్పం తెలుగు జాతి చరిత్రలో అజరామరంగా నిలిచిపోయిందని కొనియాడారు. పొట్టి శ్రీరాములు మహోన్నత త్యాగానికి గుర్తింపుగా నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో 58 అడుగుల ఎత్తైన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం చారిత్రాత్మక ఘట్టమని మంత్రి తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలిచేలా ఈ విగ్రహం తరతరాలకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. 1952లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను అర్పించారు. ఆయన త్యాగం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమై, చివరకు 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడేందుకు మార్గం సుగమమైంది. భాషా ఆధారంగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు కూడా ఆయన త్యాగం ప్రధాన కారణంగా నిలిచింది. ఆయన త్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావం సాధ్యమైందని, తెలుగు జాతి చరిత్రలో ఆయన స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఘన నివాళులు: ముక్కా సాయి వికాస్ రెడ్డి



**రైల్వే కోడూరు మన జనప్రగతి మార్చి 16:** తెలుగువారి ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా రైల్వే కోడూరు పట్టణంలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి ముక్కా సాయి వికాస్ రెడ్డి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు KUDA చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగువారి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు త్యాగం ఎప్పటికీ చిరస్మరణీయమని అన్నారు. ఆయన చేసిన త్యాగం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర, ఎన్డీఏ కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఉరవకొండలో అక్రమ ట్యూషన్ల దందా..నిబంధనలు గాలికి.!

**• ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రైవేట్ ట్యూటర్లపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు ఏఐఎస్ఎఫ్ వినతి**



**ఉరవకొండ మన జనప్రగతి మార్చి 16:-** పట్టణంలో ట్యూషన్ల పేరుతో సాగుతున్న భారీ దోపిడీపై ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం గళమెత్తింది. నవోదయ, సైనిక్ స్కూల్, గురుకుల ప్రవేశాల పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తూ వేల రూపాయలు వసూలు చేస్తున్న ట్యూషన్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సిద్దు, జిల్లా అధ్యక్షుడు నందు మాట్లాడుతూ పట్టణంలో సువిద్య రోబోటిక్స్,దానిషిక,ప్రతిభ,స్పందన వంటి ట్యూషన్ కేంద్రాలు విద్యా చట్టాలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నాయని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టం 1982లోని సెక్షన్ 32 ప్రకారం ట్యూషన్ నిర్వాహకులు తప్పనిసరిగా నమోదు పొందాల్సి ఉన్నప్పటికీ ఇక్కడ ఎలాంటి నిబంధనలు పాటించడం లేదని తెలిపారు. సెక్షన్ 23 ప్రకారం బి.ఎడ్, టీటీసీ లేదా డి.ఎడ్ పూర్తి చేసిన వారే బోధన చేపట్టాలని చట్టం చెబుతున్నప్పటికీ, ప్రతిభ స్టడీ సర్కిల్ వంటి చోట్ల కనీస అర్హతలు లేని వ్యక్తులతోనే 8, 9, 10 తరగతులకు బోధన నిర్వహిస్తున్నారని ఆరోపించారు. కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా నిబంధనలకు విరుద్ధంగా ట్యూషన్ కేంద్రాలు నడుపుతూ లాభార్జనే లక్ష్యంగా పనిచేస్తున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులను ఆకర్షిస్తూ, రికార్డులను తారుమారు చేసి ట్యూషన్ ముసుగులో సాధారణ తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే సెక్షన్ 19 ప్రకారం మొదటిసారి 10 వేల రూపాయలు, రెండోసారి లక్ష రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉన్నప్పటికీ విద్యాశాఖ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. మోసపోతున్న తల్లిదండ్రులను రక్షించేందుకు అక్రమ ట్యూషన్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకొని బాధ్యులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# అమరజీవి ప్రాణ త్యాగ ఫలితమే తెలుగు జాతి ఉనికి: మంత్రి సవిత



**అమరావతి మన జనప్రగతి మార్చి 16:-** పట్టుదలకు, కార్యదక్షతకు మారుపేరు అమరజీవి పొట్టి శ్రీరాములని, ఆయన ప్రాణ త్యాగ ఫలితమే తెలుగు జాతి ఉనికి అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాముల 125 జయంతి సందర్భంగా తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన విగ్రహానికి పూల మాలలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉమ్మడి మద్రాసులో తెలుగు వారికి ఎన్నో అవమానాలు జరిగేవని, వాటిని తాళలేక పొట్టి శ్రీరాములు ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజుల పాటు ఆమరణ దీక్ష చేశారని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు 1952 అక్టోబర్ 19న మద్రాసులోని బులుసు సాంబమూర్తి ఇంట వద్ద ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారన్నారు. అదే పట్టుదలతో 58 రోజుల పాటు ఆమరణ దీక్ష చేసిన 15 డిసెంబర్ 1952 రాత్రి చివరి శ్వాస విడిచిపెట్టారని అన్నారు. ఆయన ప్రాణ త్యాగ ఫలితమే తెలుగు జాతికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. పొట్టి శ్రీరాముల పట్టుదలను మహాత్మ గాంధీ మెచ్చుకొనలేకుండా ఉండలేకపోయేవారన్నారు. పొట్టి శ్రీరాముల వంటి నాయకులు పది మంది ఉంటే భారతదేశానికి ఏడాదిలోనే స్వాతంత్ర్య తీసుకురావొచ్చిన అప్పట్లో మహాత్ముడు కొనియాడే వారన్నారు. మహాత్ముని వ్యాఖ్యల బట్టే అర్థమవుతోందని పొట్టి శ్రీరాములు ఎంతటి పట్టుదల కలిగిన వ్యక్తో అని అన్నారు. హరిజనోద్ధరణకు పొట్టి శ్రీరాములు విశేష కృషి చేశారన్నారు. దేవాలయాల్లో హరిజనులకు ప్రవేశం కోసం కూడా పొట్టి శ్రీరాములు మద్రాసులో ఆమరణ దీక్ష చేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. తెలుగు జాతి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ ప్రాణాలు ఆర్పించిన పొట్టి శ్రీరాముల సేవలు భావితరాలకు తెలియాలన్న ఉద్దేశంతో ఆయన వర్థంతిని ఆత్మార్పణ దినంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రకటించారన్నారు. ప్రతి ఏటా డిసెంబర్ 15న రాష్ట్ర కార్యక్రమంగా, అధికారికంగా ఆత్మార్పణ దినం నిర్వహించాలని ఆదేశాలు జారీచేశారన్నారు. ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తూ, అమరావతిలో 6.80 ఎకరాల్లో అమరజీవి పొట్టి శ్రీరాముల స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఆ వనంలో అమరజీవి 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా మోమొరీయల్ ట్రస్ట్ 58 అడుగుల పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. పొట్టి శ్రీరాముల బాటలోనే నడుస్తూ...సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. తెలుగుజాతి ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు జీవించే ఉంటారన్నారు. పొట్టి శ్రీరాముల పట్టుదల, అంకురిత దీక్ష నేటి యువతకు ఎంతో అవసరమని మంత్రి సవిత తెలిపారు.

# రంజాన్ పర్వదినం సందర్భంగా పేదలకు బట్టల పంపిణీ

**• బడే రాత్ సందర్భంగా సేవా కార్యక్రమం.**

**• స్వర్గీయ హాజీ బెపారి బషీర్ ఖాన్ ఆశయాల కొనసాగింపు.**

**• జిల్లా వైఎస్సార్ సిపి మైనార్టీ అధ్యక్షులు బెపారి మహమ్మద్ ఖాన్.**





**రాయచోటి మన జనప్రగతి మార్చి 16:-** రాయచోటి పట్టణంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని బడే రాత్ సందర్భంగా పేదలకు బట్టలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వర్గీయ హాజీ బెపారి బషీర్ ఖాన్ స్మారకార్థం ఆయన కుమారుడు, అన్నమయ్య జిల్లా వైఎస్సార్ సీపీ మైనార్టీ అధ్యక్షులు బెపారి మహమ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వారి నివాసం వద్ద జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, ఈ నెలలో కఠినమైన ఉపవాస దీక్షలు చేపట్టి అల్లాను ప్రార్థిస్తారని తెలిపారు. మనం సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని దానం చేయడం, పేదలకు సహాయం చేయడం ఈ పండుగ ప్రధాన సందేశమని అన్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పట్టణంలోని సుమారు 2000 మంది పేదలకు బట్టలు పంపిణీ చేస్తూ వస్తున్నట్లు ఆయన తెలిపారు. స్వర్గీయ హాజీ బెపారి బషీర్ ఖాన్ ఆశయాలను కొనసాగిస్తూ ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులకు బడే రాత్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి చిహ్నం పవిత్ర రంజాన్ మాసం: ముమ్మడి బాలిరెడ్డి



**కడప మన జనప్రగతి మార్చి 16:-** పవిత్ర రంజాన్ మాసం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి పేర్కొన్నారు. కువైట్‌లోని మాలియా ప్రాంతంలో ఆయన ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. మాలియా ప్రాంతంలో నివసిస్తున్న ముస్లిం సోదరుల కోసం రంజాన్ సందర్భంగా సుమారు 500 మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముమ్మడి బాలిరెడ్డి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మైనారిటీల పట్ల జగనన్నకు ఉన్న ప్రత్యేక అభిమానం, సర్వమత సమభావాన్ని ప్రతిబింబించే విధంగా అందరూ కలిసి ప్రార్థనలు నిర్వహించామని చెప్పారు. అంతర్జాతీయంగా అమెరికా,ఇజ్రాయిల్ ప్రాంతాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం త్వరగా ముగిసి ప్రపంచవ్యాప్తంగా శాంతి నెలకొనాలని అల్లాహ్‌ను ప్రార్థించినట్లు తెలిపారు. గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న ప్రవాస భారతీయులు రంజాన్ పండుగను సుఖసంతోషాలతో, ప్రశాంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉన్న జగనన్న ఆశయాలను కువైట్‌లో కూడా కొనసాగిస్తామని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కువైట్ కమిటీ ముఖ్య నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
17 -03-2026

# పాదచెంత ఆధ్యాత్మిక చైతన్య సదస్సు

**● సుమతీ రెడ్డికి సాదర ఆహ్వానం పలికిన వి.హెచ్.పి నేతలు**



**తిరుపతి (సిటీ) మన జనప్రగతి మార్చి 16:-** హిందూ దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనం నశించాలని, ఆలయాలకు పూర్తిస్థాయిలో స్వతంత్ర ప్రతిపత్తి కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆధ్యాత్మిక రాజధాని తిరుపతి వేదికగా ఆధ్యాత్మిక చైతన్య సదస్సు నిర్వహించనున్నారు. ఈ నెల 29వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక రాయలసీమ సమితి భవనంలో నిర్వహించనున్న జిల్లా సదస్సుకు ఏర్పాట్లు చేపట్టారు. ఈ ప్రతిష్టాత్మక సదస్సును విజయవంతం చేయడానికి విశ్వహిందూ పరిషత్ నాయకులు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శ్రీ భక్త మల్లారెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు,విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుమతీ రెడ్డిని ఆమె నివాసంలో సోమవారం కలిసి సదస్సుకు ముఖ్య అతిథిగా సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వి. హెచ్.పి ప్రాంత అధ్యక్షులు సంధిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ హిందూ దేవాలయాల ఆదాయం అన్యమత ప్రచారాలకు, రాజకీయ అవసరాలకు మళ్లుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. చర్చిలు,మసీదులకు ఉన్నట్లే హిందూ ఆలయాలకు కూడా వాటి నిర్వహణలో స్వతంత్ర ప్రతిపత్తి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. భక్తులు సమర్పించే కానుకలు భగవంతుడి సేవకే వినియోగపడేలా చట్టబద్ధమైన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. సదస్సు సన్నాహక కార్యక్రమంలో వి. హెచ్.పి ప్రాంత ఉపాధ్యక్షురాలు మురళమ్మ మాట్లాడుతూ దేవాలయాల పరిరక్షణలో మహిళా శక్తి కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రాంత కార్యదర్శి పి. కోటేశ్వరరావు సదస్సు కార్యాచరణను వివరించారు. రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సామాజిక వర్గాలకతీతంగా హిందువులందరూ ఏకం కావాలని కోరారు. జానం ప్రవీణ్ రెడ్డి, కృష్ణారెడ్డి, జయచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. రానున్న ఆదివారం జరగనున్న ఈ సదస్సు ఆంధ్రప్రదేశ్‌లోని దేవాలయాల భవిష్యత్తుపై చర్చలకు వేదిక కానుందని నాయకులు తెలిపారు.

# ఊహించని రీతిలో కేశదాన కార్యక్రమం విజయవంతం

**జేబీవీఎస్ ది ప్రిజర్వర్ సేవా సమితి ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన సదస్సు**




**కడప మన జనప్రగతి మార్చి 16:-** మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, కొన్ని క్యాన్సర్లను వ్యాక్సిన్‌ల ద్వారా నివారించవచ్చుని పల్లా హాస్పిటల్స్ గైనకాలజిస్ట్ డాక్టర్ వల్ల తేజస్విని అన్నారు. కడప నగరంలోని వై జంక్షన్ సమీపంలోని శ్రీ వివేకానంద మహిళా డిగ్రీ కళాశాలలో జేబీవీఎస్ ది ప్రిజర్వర్ సేవా సమితి, సీఆర్ఐ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్, నేహా సలూన్ అకాడమీ, వివేకానంద డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ సంయుక్త సహకారంతో కేశదాన కార్యక్రమం మరియు క్యాన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వల్ల తేజస్విని స్వయంగా కేశదానం చేసి మాట్లాడారు. కీమోథెరపీ కారణంగా జుట్టు కోల్పోయిన క్యాన్సర్ బాధితులకు కేశదానం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. అలాగే మహిళలు ఆరోగ్యంపై అవగాహన పెంచుకుని వ్యాక్సిన్‌ల ప్రాముఖ్యతను గుర్తించాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ మనోహర్ మాట్లాడుతూ సమాజ సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో మంచి విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. కేశదానం ద్వారా క్యాన్సర్ బాధితులకు ఆత్మవిశ్వాసం కల్పించడం గర్వకారణమని పేర్కొన్నారు. జేబీవీఎస్ వ్యవస్థాపకుడు అశోక్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు చిన్న సహాయం చేసినా అది పెద్ద మార్పుకు దారి తీస్తుందని చెప్పారు. క్యాన్సర్ బాధితులకు విగ్స్ తయారీకి కేశదానం చేయడం గొప్ప మానవతా సేవ అని వివరించారు. వైవియూ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఫోర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సునీత మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా సమాజంపై అవగాహన పెంపొందించుకోవచ్చని, వ్యక్తిత్వ వికాసానికి కూడా ఇవి దోహదపడతాయని అన్నారు. సీఆర్ఐ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు సునీల్ జయంత్ మాట్లాడుతూ క్యాన్సర్ బాధితులు ఎదుర్కొనే మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కేశదానం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. కేశాలు కోల్పోయిన వారికి విగ్స్ అందించడం ద్వారా వారికి మనోధైర్యం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 40 మంది కేశదాతలు పాల్గొన్నారు. సంస్థ సభ్యులు సిరి చందన, వీరాచారి, లేఖ, రవితేజ, మిధున్, రాజేష్, దివ్య, సుప్రజతో పాటు కళాశాల సిబ్బంది, నేహా సలూన్ అకాడమీ సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పులివెందులలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

**నివాళులర్పించిన జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి మార్చి 16:** ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు పులివెందుల నియోజకవర్గంలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. స్థానిక పూల అంగళ్ల కూడలి వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ,తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే సంకల్పంతో 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ఆత్మబలిదానం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన త్యాగఫలమే నేటి ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు మూలకారణమని,తెలుగు జాతి ఉన్నంత వరకు ఆయన కీర్తి అజరామరంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. మహనీయుని విగ్రహానికి భక్తిశ్రద్ధలతో అంజలి ఘటించిన ప్రజాప్రతినిధులు. పొట్టి శ్రీరాములు ఆశయాలను స్మరించుకుంటూ,నేటి తరం ఆయన పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలని నేతలు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తుగుంట్ల మధుసూదన్ రెడ్డి,నల్లగారి భాస్కర్ రెడ్డి స్థానిక కూటమి నాయకులు,కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని నివాళులర్పించారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన అమరజీవి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

# అంతర కళాశాలల క్రీడా పోటీల్లో పులివెందుల ఉద్యాన కళాశాల విద్యార్థుల జయకేతనం





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి మార్చి 16:-** డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన 12వ అంతర కళాశాలల క్రీడా పోటీల్లో పులివెందుల ఉద్యాన కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగురవేశారు. పశ్చిమ గోదావరి జిల్లా వెంకటరామన్న గూడెంలో ఈ నెల 13 నుండి 15 వరకు జరిగిన ఈ పోటీల్లో మొత్తం ఎనిమిది ఉద్యాన కళాశాలలు పాల్గొనగా పులివెందుల విద్యార్థులు తాము పాల్గొన్న ప్రతి విభాగంలోనూ పతకాలు సాధించి కళాశాల పేరును నిలబెట్టారు. గత 11 ఏళ్లుగా ఛాంపియన్లుగా ఉన్న వెంకటరామన్నగూడెం జట్టుపై పులివెందుల విద్యార్థులు విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకున్నారు. మహిళల విభాగంలో ప్రీతి చౌదరి విన్నర్‌గా నిలిచారు. డిస్కస్ త్రో,జావలిన్ త్రో విభాగాల్లో ప్రశాంత్ ద్వితీయ స్థానం సాధించగా,లాంగ్ జంప్ మరియు 4×100 మీటర్ల రిలేలో పృధ్వీ,అంజలి,వర్షిణి, ప్రీతి ద్వితీయ మరియు తృతీయ స్థానాల్లో నిలిచారు. ఖో-ఖోలో రన్నర్స్ గాను 200 మీటర్ల పరుగు పందెంలో విద్యార్థులు తృతీయ స్థానాన్ని పొందారు. మొత్తం 30 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన క్రీడాకారులను కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ రామకృష్ణ ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం గర్వకారణమని,గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. క్రీడా విభాగం అధికారి శ్రీ దత్త ప్రసాద్,డాక్టర్ బి. నాగరాజు,డాక్టర్ ఎస్. జానకిరామ్,డాక్టర్ ఆర్. వేణుగోపాల్ రెడ్డి,డాక్టర్ టి. అనిల్ కుమార్ మరియు అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

**● తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక పొట్టి శ్రీరాములు**

**● పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి మార్చి 16:** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వి. వరప్రసాద్, మరియు ఇంచార్జ్ కమిషనర్ సి. ముని కుమార్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలోని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం,ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. 1901 మార్చి 16న మద్రాసులో జన్మించిన ఆయన, గాంధేయవాదిగా,గొప్ప ఉద్యమ నేతగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన చేసిన త్యాగాన్ని స్మరించుకోవడం ప్రతి తెలుగువాడి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి,మున్సిపాలిటీ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణాగోదావరి బేసిన్‌లో సీస్మిక్ సర్వేలపై రాజ్యసభలో ప్రశ్నించిన ఎంపీ సానా సతీష్ బాబు



**న్యూఢిల్లీ మన జనప్రగతి మార్చి 16:-** రాజ్యసభ సభ్యులు శ్రీ సానా సతీష్ బాబు మిషన్ అన్వేషణ కింద దేశవ్యాప్తంగా జరుగుతున్న సీస్మిక్ సర్వేల పురోగతిపై రాజ్యసభలో ప్రశ్నించారు. ముఖ్యంగా కృష్ణాగోదావరి బేసిన్‌లో చేపడుతున్న సర్వేలు మరియు ఆధునిక సాంకేతికత వినియోగంపై వివరాలు కోరారు. కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయు శాఖ సహాయ మంత్రి శ్రీ సురేష్ గోపీ గారు సమాధానమిస్తూ, 2026 ఫిబ్రవరి 28 నాటికి మిషన్ అన్వేషణ కింద దేశంలోని వివిధ బేసిన్లలో 13,262.52 లైన్ కిలోమీటర్ల 2డీ సీస్మిక్ సర్వేలు నిర్వహించబడినట్లు తెలిపారు. అందులో కృష్ణాగోదావరి బేసిన్‌లో 2,594.10 ఝాఖవీ సర్వేలు పూర్తయ్యాయని వెల్లడించారు. ప్రస్తుతం మిషన్ అన్వేషణలో 3డీ సీస్మిక్ సర్వేలు చేపట్టే ప్రతిపాదన లేదని కేంద్రం స్పష్టం చేసింది. అయితే ఈ అన్వేషణ కార్యకలాపాలు పెరగడం ద్వారా పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు మరియు మౌలిక వసతుల అభివృద్ధికి దోహదం అవుతాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

# రాజంపేట నారాయణ స్కూలు సందర్శించిన జిఎం వేమిరెడ్డి



**రాజంపేట మన జనప్రగతి మార్చి 16:-** రాజంపేట నందుగల నారాయణ ఇ టెక్నో, ఒలంపియాడ్ స్కూల్ ను ఆదివారం నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి గారు సందర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ లోని తరగతి గదులు పరిశీలించి విద్యార్థులకు అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆహ్లాదకర వాతావరణంలో యోగ, స్కిల్ డెవలప్మెంట్, వివిధ రకాల ఆటల పోటీలలో ప్రత్యేక శిక్షణ నివ్వాలని సూచించారు. అలాగే రేపటినుండి ప్రారంభంగానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ ప్రియాంక అకాడమిక్ డీన్ నరసింహులు ఏవో శంకర్, ఆర్ ఐ శ్రీదేవి, శంకర్ రెడ్డి తదితరులు జిఎం గారి వెంట ఉన్నారు.

# రాయచోటిలో వీరభద్రుడిని దర్శించుకున్న వేమిరెడ్డి

**● స్వామివారికి విశేష పూజలు నిర్వహించి ఆశీస్సులు అందుకున్న విబిఆర్**






**రాయచోటి మన జనప్రగతి మార్చి 16:-** అన్నమయ్య జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం రాయచోటి లో వేంచేసియున్న శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో సోమవారం నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి గారు వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో తీర్థ ప్రసాద వినియోగాలు అందించి వేద ఆశీర్వచనం చేశారు.

# ఏప్రిల్ 4న హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలి



**హైదరాబాద్, మన జనప్రగతి మార్చి 16:-** రాజేంద్రనగర్ హరిహర క్షేత్రం మైదానంలో ఏప్రిల్ 4న సాయంత్రం 5 గంటలకు నిర్వహించే హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని హిందూ సమ్మేళనం అధ్యక్షులు పెండ్యాల రామకృష్ణ పిలుపునిచ్చారు. హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం రాజేంద్రనగర్ లోసన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ సమ్మేళనం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అధ్యక్షులు పెండ్యాల రామకృష్ణ, కార్యనిర్వహక అధ్యక్షులు బాలరాజ్, ప్రధాన కార్యదర్శిడాక్టర్ అమరేందర్, సంయుక్త కోశాధికారి పెంటయ్య, ప్రచార కమిటీ కార్యదర్శి వేముల రామకృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. హిందువులను ఒకదాటిపైకి తెచ్చి సనాతన ధర్మం పరిరక్షణ కోసం భవిష్యత్తు తరాలకు ఆధ్యాత్మిక విలువలు అందించేందుకు హిందూ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలన్న లక్ష్యంతో హిందూ మేళనం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. హిందూ బంధువులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఆంజనేయులు సేవలు ఆదర్శనీయం: ప్రిన్సిపాల్ శీను నాయక్



**పీలేరు మన జనప్రగతి మార్చి 16:-** ఆదర్శ పాఠశాల కెవిపల్లి యందు 2013 లో ఔట్ సోర్స్ ఉద్యోగిగా చేరి ఇప్పటి వరకు ఆఫీస్ అటెండర్ గా పాఠశాలకు సేవ చేసినటువంటి ఆంజనేయులు,ఇటీవల కోర్ట్ వారు నిర్వహించిన రాత పరీక్షలులో ఉత్తీర్ణత సాధించి చిత్తూరు జిల్లా కోర్టు నందు అటెండర్ గా ప్రభుత్వ ఉద్యోగంలో చేరినందుకు కె.వి.పల్లి ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆంజనేయుల్ని ఘనంగా సన్మానించి ఆయన్ను సత్కరించి,చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శీను నాయక్ మాట్లాడుతూ...ఆంజనేయులు పాఠశాల స్థాపించినప్పటినుంచి అటెండర్గా చేరి పాఠశాలకు ఎంతో సేవ చేసినటువంటి వ్యక్తి అని,ప్రభుత్వ ఉద్యోగంలో చేరినందుకు ఆనందంగా ఉందని కొనియాడారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ చెన్నూరి బాలాజీ మాట్లాడుతూ ఆయన పాఠశాలకు చేసిన సేవలు ప్రశంసనీయమని పాఠశాల తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో అందరితో సమన్వయంతో పనిచేసే వారని కొనియాడారు. కెమిస్ట్రీ లెక్చరర్ యండపల్లి బాలాజీ మాట్లాడుతూ ఇక్కడ ఈ పాఠశాలలో ఏ విధంగా సత్ప్రవర్తన కలిగి ఉన్నాడో,పై స్థాయిలో సాధించిన ఉద్యోగంలో కూడా అటువంటి ప్రవర్తనే అనుసరించి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలి అని తెలియజేశారు. ఇంకా పాఠశాల చైర్మన్ రెడ్డి భాషా మరియు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు

● రాష్ట్ర రవాణా,యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి మార్చి 16:-** అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు పట్టణంలోని పలువురు పాత్రికేయులు తమకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని మంత్రివర్యులను కోరారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రివర్యులు వెంటనే తహసిల్దార్ తో మాట్లాడి రాయచోటి పట్టణంలో అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులందరికీ వెంటనే ఇంటి స్థలాలు మంజూరు చేయించాలని ఆయనను కోరారు.మీడియా ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రజలకు సమాచారాన్ని నిజాయితీగా బాధ్యతాయుతంగా అందించడంలో జర్నలిస్టుల సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.

## సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన మాజీ మంత్రి సాకే శైలజానాథ్



**శింగనమల మన జనప్రగతి మార్చి 16:-** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డిని మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ సోమవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పార్టీ పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.ధర్మవరం, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాలకు పరిశీలకులుగా ఇటీవల నియమితులైన నార్పల సత్యనారాయణ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, గువ్వల శ్రీకాంత్ రెడ్డి కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు సజ్జల రామకృష్ణారెడ్డికి వారు ధన్యవాదాలు తెలిపారు.రాబోయే రోజుల్లో నియోజకవర్గాల్లో పార్టీని మరింత బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయడం గురించి సమావేశంలో చర్చించారు. పార్టీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజల్లో ఉండాలని సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నేతలను ఆయన అభినందించారు.

## తహసీల్దార్ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు




**బొమ్మనహల్ మన జనప్రగతి మార్చి 16:-** తెలుగు భాషా ప్రయుక్త రాష్ట్ర సాధన కోసం నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసి అప్పటి మద్రాస్ నగరాన్ని కదిలించి,దేశ రాజధాని ఢిల్లీ వరకు ప్రభావం చూపించి రాష్ట్ర విభజనకు అంకురార్పణ చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి సందర్భంగా మండల తహసీల్దార్ మునివేలు తెదేపా సీనియర్ నాయకులు సొసైటీ అధ్యక్షుడు కొత్తపల్లి మల్లికార్జున ఆధ్వర్యంలో సిబ్బందితో కలసి కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ...తెలుగు రాష్ట్ర సాధనలో పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను అందరూ స్మరించుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్,సీనియర్ అసిస్టెంట్,రెవెన్యూ అధికారులు,వీఆర్వోలు,స్టోర్ డీలర్లు,టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ నిఘా..

● ప్రశాంతంగా కొనసాగుతున్న పరీక్షలు ● అక్రమాలకు అడ్డుకట్ట..!



**సిద్ధవటం మన జనప్రగతి మార్చి 16:-** మండల కేంద్రమైన సిద్ధవటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసింది. సిద్ధవటం మండల ఎస్సై హారిక పర్యవేక్షణలో పరీక్షలు పారదర్శకంగా,ప్రశాంతంగా జరిగేలా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.పరీక్షా కేంద్రం వద్ద ఏఎస్ఐలు సుబ్బరామచంద్ర, కొండయ్య, కానిస్టేబుల్ రాఘవ విధులు నిర్వర్తిస్తూ నిరంతరం నిఘా ఉంచుతున్నారు. కేంద్రం పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 144 అమల్లో ఉండగా,విద్యార్థులు తప్ప ఇతరులు గుమిగూడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.అక్రమాలకు తావులేకుండా ఉండేందుకు పరీక్షా కేంద్రం సమీపంలోని జెరాక్స్ కేంద్రాలను తాత్కాలికంగా మూసివేయించారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తున్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లపై కఠిన నిషేధం అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.సిద్ధవటం జెడ్పీ హైస్కూల్తో పాటు మండలంలోని ఇతర పరీక్షా కేంద్రాల్లో కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని ఎస్సై హారిక పేర్కొన్నారు. పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు జరుగుతున్నందున విద్యార్థులు కనీసం అరగంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు.

## ప్రతీ ఫిర్యాదుకు సమాధానం ఇవ్వాలి: కలెక్టర్ షాన్ మోహన్

● పీజీఆర్ఎస్ కార్యక్రమానికి 498 అర్జీలు



**కాకినాడ మన జనప్రగతి మార్చి 16:-** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలలో అందిన అర్జీలను ఎప్పటికప్పుడు, నాణ్యతతో పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, డీఆర్వో టి తిప్పే నాయక్, సీపీవో పీ త్రినాథ్, డీఎంహెచ్ఓ జె నరసింహ నాయక్, డీఎల్పీవో పి వాసుదేవరావు తదితర అధికారులతో కలిసి హాజరై, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం 498 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదన్నారు. ప్రజా సమస్యలపై పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలన్నారు. వివిధ శాఖలో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఆ సమస్య మరల పునరావృతం కాకుండా అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారాలు చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో నమోదు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంఎస్ ర్యాంకును సాధించడం అభినందనీయం: సుగవాసి ప్రసాద్ బాబు



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి మార్చి 16:-** ఇటీవల ఎన్ టి ఏ వారు విడుదల చేసిన రాష్ట్రీయ మిలిటరీ స్కూల్(ఆర్ఎంఎస్)పరీక్ష ఫలితాలలో అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని మురళి యుపి స్కూల్ విద్యార్థి పణి రామ్ వర్మ 150 మార్కులకు గాను138 మార్కులతో దక్షిణ భారతదేశంలో ఉత్తమ ర్యాంకు సాధించడం పట్ల సోమవారం రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు,టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆర్ ఎంఎస్ ర్యాంకు సాధించిన పణి రామ్ వర్మ తల్లిదండ్రులు సుగవాసి ప్రసాద్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రసాద్ బాబు ఉమ్మడి కడప జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన రాయచోటి ప్రాంతం నుండి అందులోనూ మురళి యుపి స్కూల్ నుండి ఆర్ఎంఎస్ ర్యాంకు సాధించిన విద్యార్థి పణి రామ్ వర్మను ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం ప్రసాద్ బాబు మాట్లాడుతూ దేశంలోనే అతి తక్కువ స్కూల్స్ ఉన్న రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ కు ప్రతి ఏడాది కూడా రాయచోటి మురళి స్కూల్ నుండి ర్యాంకులు సాధించడమే కాకుండా ఈ ఏడాది కూడా అదే స్కూల్ నుండి విద్యార్థి పణి రామ్ వర్మ ర్యాంకు సాధించి రాయచోటిని రాష్ట్రంలోనే ఉన్నతమైన స్థానంలో నిలబెట్టడం గర్వకారణంగా ఉందన్నారు.అలాగే జవహర్ నవోదయ,రాష్ట్రీయ మిలిటరీ స్కూల్,ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ పోటీ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్న మురళి యుపి స్కూల్ విద్యార్థులను,పాఠశాల యాజమాన్యాన్ని,ఉపాధ్యాయ బృందాన్ని సుగవాసి ప్రసాద్ బాబు అభినందించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మన్నేరు రామాంజనేయులు,కౌన్సిలర్ రమేష్,బడిశెట్టి రవి,అఫ్రోజ్,నోబెల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి కొండూరు మురళీమోహన్ రాజు,విద్యార్థి తండ్రి శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లో నివాళులర్పించిన కమాండెంట్ ఆనంద్ రెడ్డి




**సిద్ధవటం మన జనప్రగతి మార్చి 16:-** మండలంలోని భాకరాపేట సమీపంలో ఉన్న ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమాండెంట్ ఆనంద్ రెడ్డి పాల్గొని శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.మహాత్మ గాంధీ బోధించిన సత్యం,అహింసా మార్గంలో నడుస్తూ ఆశయాల సాధన కోసం కృషి చేసిన ఆయన త్యాగం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు రాజశేఖర్,వెంకటప్ప, ఆర్ఎస్ఐలు మరియు బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైన్ క్లియర్ చేయకుండా చప్టాను పగలగొట్టారని కలెక్టర్‘కు ఫిర్యాదు



**కాకినాడ, మన జనప్రగతి మార్చి 16 :-** కాకినాడ గాంధీ నగర్లోని రైతు బజార్లో డ్రైన్ను క్లియర్ చేయకుండా తాను నిర్మించుకున్న చిన్నపాటి చప్టాను పగలగొట్టడంపై జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి దుకాణ యజమాని వెన్న గంగాభవాని సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఫిర్యాదు చేసింది. తాను మహిళా శక్తి డ్వాక్రా సంఘం గ్రూప్లో సభ్యురాలని తనకు గాంధీనగర్ రైతు బజార్లో ఉల్లిపాయలు, బంగాళదుంపలు, అల్లం, పచ్చిమిర్చి వ్యాపారం చేసుకునేందుకు దుకాణం కేటాయించినారని కలెక్టర్‘కు తెలియజేసింది. ఆ బజార్లో మురికి నీరు పాదచారులకు ఇబ్బందిగా మారుతుందని అందువల్ల నేను తాత్కాలికంగా ఖాతాదారులు ఇబ్బందులు పడకుండగా చప్టాను ఎత్తు చేసుకున్నానన్నారు. మూడు రోజుల క్రితం తనకు ఎవరూ తెలియజేయకుండా చప్టాను పగలగొట్టారని గంగాభవాని కలెక్టర్‘కు తెలియజేసింది. డ్రైన్ క్లియర్ చేయకుండా చప్టాను పగలగొట్టడం వల్ల ఏ విధంగా ప్రయోజనం లేదని మళ్లీ వర్షం వచ్చినా తన దుకాణం ముందు నీరు నిలిచిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బజార్లో పలువురు దుకాణదారులు దారులను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారని అందువల్ల వాటిని తొలగించి డ్రైన్లను క్లియర్ చేయాలని గంగాభవాని కోరారు.

## ఒంటిమిట్టలో శాశ్వత నిత్యాన్నదాన పథకం ప్రారంభం

● టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు చేతులమీదుగా ప్రారంభం

● భక్తులకు ప్రతిరోజూ ఉచిత అన్నప్రసాద వితరణ



**ఒంటిమిట్ట మన జనప్రగతి మార్చి 16:-** కడప జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. సోమవారం టీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు చేతులమీదుగా ఇక్కడ శాశ్వత నిత్యాన్నదాన పథకాన్ని అధికారికంగా ప్రారంభించారు.తిరుమల తరహాలోనే ఒంటిమిట్టకు వచ్చే భక్తులకు కూడా ఇకపై ప్రతిరోజూ ఉచిత అన్నప్రసాద వితరణ అందుబాటులో ఉండనుంది.భక్తులకు సౌకర్యవంతంగా సేవలు అందించేందుకు ఈ కార్యక్రమాన్ని టీటీడీ అమలు చేస్తోంది.శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలపై సమీక్షత్వరలో జరగనున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఛైర్మన్ బి.ఆర్. నాయుడు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, నీడ, క్యూలైన్ల నిర్వహణ పక్కాగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున తగిన భద్రత మరియు వసతి ఏర్పాట్లు చేయాలని సూచించారు.భక్తులతో కలిసి సహపంక్తి భోజనంఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఛైర్మన్ స్వయంగా భక్తులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు.వడ్డించిన ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి, భక్తుల నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సామాన్య భక్తులకు మెరుగైన సేవలు అందించడమే తమ బోర్డు ప్రథమ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. రాజంపేట టీడీపీ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు, టీటీడీ ఉన్నతాధికారులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
17 -03-2026

# మంత్రి ఇలాకాలో అధికారుల కరువు..మాఫియాకు 'మట్టి' ప్రసాదం.!



**ఉరవకొండ మన జనప్రగతి మార్చి 16:–** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉరవకొండ నియోజకవర్గంలో అధికారుల కొరత కారణంగా పాలన కుంటుపడుతోందని సిపిఐ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం అనంతపురం జిల్లా కలెక్టర్‌ను కలిసిన సిపిఐ బృందం నియోజకవర్గంలోని ప్రజా సమస్యలపై వినతిపత్రం సమర్పించింది.నియోజకవర్గంలోని ఉరవకొండ,విడపనకల్లు,వజ్రకరూరు, కూడేరు, బెలుగుప్ప మండలాలకు రెగ్యులర్ తహశీల్దార్లు లేకపోవడం వల్ల భూ సమస్యలు, ఆదాయ ధృవీకరణ పత్రాలు,పాసుపుస్తకాల జారీ వంటి కీలక పనులు నెలల తరబడి పెండింగ్‌లో పడుతున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి చెన్నారాయుడు విమర్శించారు. ఇన్‌చార్జ్ అధికారుల పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.విడపనకల్లు మండల కేంద్రం సమీపంలోని సర్వే నంబర్ 100లో ప్రభుత్వ గుట్టలను అక్రమంగా తవ్వి మట్టిని తరలిస్తున్నారని ఆరోపించారు.కొంతమంది అధికారుల సహకారంతో మట్టి మాఫియా విచ్చలవిడిగా అక్రమ మైనింగ్ నిర్వహిస్తోందని పేర్కొన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం దురదృష్టకరమని సిపిఐ నేతలు పేర్కొన్నారు. వెంటనే పూర్తి స్థాయి అధికారులను నియమించి ప్రజా సమస్యలు పరిష్కరించడంతో పాటు అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కె.రామాంజనేయులు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణా సెగ.. రవాణా రంగం విలవిల



**ఉరవకొండ మన జనప్రగతి మార్చి 16:–**ఉరవకొండలో అక్రమ వాహనాల రవాణా పెరగడంతో స్థానిక రవాణా రంగం తీవ్ర సంక్షోభంలో పడిందని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తూ వాహనాలు నడుపుతున్న యజమానులను పక్కనబెట్టి అనుమతులు లేని వాహనాలు యథేచ్ఛగా ప్రయాణికులను తరలిస్తున్నాయని వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై 'షిరిడి సాయి లైట్ మోటార్ వెహికల్ అసోసియేషన్' సభ్యులు సోమవారం అనంతపురం జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.అసోసియేషన్ ప్రతినిధుల వివరాల ప్రకారం గత రెండు సంవత్సరాలుగా సుమారు 64 సీఎన్‌జీ మారుతి ఎర్టిగా కార్లు ఉరవకొండ నుంచి అనంతపురం వరకు అక్రమంగా ప్రయాణికులను తరలిస్తున్నాయి. వీటికి సరైన పర్మిట్లు లేకపోవడంతో పాటు అనేక వాహనాలకు అవసరమైన పత్రాలు కూడా లేవని వారు తెలిపారు. ఒక్కో ప్రయాణికుడి వద్ద నుంచి రూ.100 చొప్పున వసూలు చేస్తూ రోజుకు లక్షల్లో ఆదాయం పొందుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల ప్రభుత్వ రవాణా సంస్థ ఏపీఎస్ఆర్టీసీతో పాటు స్థానిక లైట్ మోటార్ వాహన యజమానులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు.అధికారికంగా వాహనాలు నడిపే డ్రైవర్లు ప్రతి సంవత్సరం టాక్స్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ ఫీజుల రూపంలో లక్ష రూపాయల వరకు చెల్లిస్తున్నప్పటికీ అక్రమ వాహనాలకు ఎటువంటి ఖర్చు ఉండడం లేదని వారు వాపోయారు. అక్రమ రవాణాను ప్రశ్నిస్తే తమపై దాడులకు దిగుతున్నారని కూడా ఆరోపించారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ వాహనాలపై చర్యలు తీసుకుని వాటిని సీజ్ చేయాలని,తమ జీవనోపాధిని కాపాడాలని అసోసియేషన్ సభ్యులు కోరారు.ఈ ఫిర్యాదు చేసిన వారిలో బి.కృష్ణ,జి.రవిశంకర్,కె.కుమారస్వామి, ఎస్.మస్తాన్,బి.సురేష్,వి.శివప్ప,డి.నాగభూషణ తదితరులు ఉన్నారు.

# వివేకా హత్య కేసులో సీబీఐ విచారణ ఏకపక్షం

● ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి మార్చి 16:**మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణపై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.సోమవారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కేసులో సీబీఐ విచారణ అంతా ఏకపక్షంగా సాగిందని, వాస్తవాలను పక్కదారి పట్టించేలా వ్యవహరించారని ఆరోపించారు.వైఎస్ సునీత ఈ కేసులో అనేక కీలక అంశాలను పక్కదారి పట్టించారని అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. వివేకా మృతిని గుండెపోటుగా చిత్రీకరించే ప్రయత్నం చేసింది మొదట సునీత,నర్రెడ్డి శివప్రకాష్ రెడ్డి మరియు రాజశేఖర్ రెడ్డిలేనని ఆయన స్పష్టం చేశారు.సీబీఐ తమకు నచ్చిన వారిని మాత్రమే విచారించిందని,దస్తగిరి, డ్రైవర్ ప్రసాద్ వంటి వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేయడంలో నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ఒకసారి ఇచ్చిన వాంగ్మూలాన్ని మార్చేందుకు సీబీఐ ఎలా అనుమతిస్తుందని ఆయన ప్రశ్నించారు.చంద్రబాబు నాయుడుకు రాజకీయ ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా సునీత ప్రయత్నిస్తున్నారని,ఇది న్యాయ పోరాటం కాదని ఆయన వ్యాఖ్యానించారు.వివేకా రాసిన చివరి లేఖను ఎందుకు దాచిపెట్టాల్సి వచ్చిందని మర్డర్ ఫర్ గెయిన్ (ఆస్తి కోసం హత్య) కోణంలో ఎందుకు విచారణ కోరలేదని అని ఆయన ప్రశ్నించారు. వివేకా హత్య గురించి పోలీసులకు సమాచారం ఇచ్చింది తానేనని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.వాస్తవాలు బయటకు రావాలంటే నిష్పక్షపాతంగా విచారణ జరగాలని,రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని అవినాష్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఉరవకొండలో ఆగని 'అక్రమ' దందా..

● రహదారుల కబ్జా,అనుమతి లేని బహుళ అంతస్తులు






**ఉరవకొండ మన జనప్రగతి మార్చి 16:–**ఉరవకొండ పట్టణంలో పంచాయతీ పాలన పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనలు పట్టించుకోకుండా రహదారులను ఆక్రమిస్తూ, ఎటువంటి అనుమతులు లేకుండానే బహుళ అంతస్తుల భవనాలు యథేచ్ఛగా నిర్మాణం చెందుతున్నాయి. అధికారుల కళ్లముందే అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా చర్యలు తీసుకోకపోవడం స్థానికుల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది.పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎన్టీఆర్ విగ్రహ సర్కిల్ సమీపంలో ఉన్న విలువైన ప్రభుత్వ భూమిపై కొందరు కబ్జాదారులు కన్నేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యాసంస్థలకు వెళ్లే ప్రధాన రహదారిని ఆక్రమిస్తూ బంకులు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. సాధారణ ప్రజలు చిన్న ఇల్లు కట్టుకునే సమయంలోనే నోటీసులు జారీ చేసే అధికారులు, కోట్లాది రూపాయల విలువైన ప్రజా భూములు ఆక్రమణకు గురవుతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇదిలా ఉండగా, అందరికీ ఆదర్శంగా ఉండాల్సిన ఒక ప్రభుత్వ డాక్టరే స్వయంగా అక్రమ నిర్మాణానికి పాల్పడుతున్నారనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. ఎటువంటి అనుమతులు లేకుండానే బహుళ అంతస్తుల ప్రైవేటు ఆసుపత్రి నిర్మాణం కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ విషయంపై ఫిర్యాదు రావడంతో ఉన్నతాధికారులు నోటీసులు జారీ చేసినప్పటికీ, వాటిని పట్టించుకోకుండా నిర్మాణం కొనసాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో స్థానిక స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు భారీగా ముడుపులు అందాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ అంశంపై జిల్లా సహచ కార్యదర్శి మీనుగ మధుబాబు తీవ్రంగా స్పందించారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో విఫలమైన అధికారులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై లోకాయుక్తకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అవినీతి, అక్రమాలపై నివేదికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజా ఆస్తులను కాపాడే బాధ్యత అధికారులదేనని, ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# తెలుగు రాష్ట్ర సాధనకు ఆయన త్యాగం చిరస్మరణీయం:స్వరూపారాణి

**తొండూరులో గ్రంథాలయంలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు**



**తొండూరు మన జనప్రగతి మార్చి 16:–** మండల పరిధిలోని తొండూరు గ్రామ గ్రంథాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రంథాలయ శాఖ అధికారిణి ఎస్.స్వరూపారాణి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం స్వరూపారాణి మాట్లాడుతూ...మద్రాస్ రాష్ట్రంలో తెలుగువారికి జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కొనేందుకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరణ నిరాహార దీక్ష చేపట్టిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.తెలుగు ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని,ఆయన తెలుగు వారి హృదయాల్లో అమరజీవిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. 1952 డిసెంబర్ 15న ఆయన ప్రాణత్యాగం చేసిన అనంతరం ఆంధ్ర రాష్ట్ర స్థాపనకు మార్గం సుగమమైందని తెలిపారు.నవంబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటానికి ఆయన పోరాటమే ప్రధాన కారణమని చెప్పారు.పొట్టి శ్రీరాములు త్యాగం ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# వర్షాభావం పరిస్థితులను బట్టి రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి కె.శ్రీదేవి సూచనలు**



**చెన్నూరు మన జనప్రగతి మార్చి 16:–** ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని చెన్నూరు మండల వ్యవసాయ అధికారి కె. శ్రీదేవి తెలిపారు.సోమవారం చెన్నూరు మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "రైతన్న మీకోసం" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం మార్చి 16 నుండి 18 వరకు,అలాగే మార్చి 23 నుండి 25 వరకు మొత్తం ఆరు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటల సాగు,వ్యవసాయంలో సాంకేతికత వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, సీడ్ నుండి విక్రయం వరకు ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో మద్దతు అందిస్తుందని తెలిపారు. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉందని, అందువల్ల రైతులు ఎక్కువగా ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు.అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో ఇజ్రాయెల్, ఇరాన్, అమెరికా వంటి దేశాల మధ్య జరుగుతున్న యుద్ధ ప్రభావం ఎగుమతి–దిగుమతులపై కూడా పడే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. శ్రీదేవి, చెన్నూరు1 గ్రామ వ్యవసాయ సహాయకురాలు కె. రెడ్డినాగేశ్వరి,టీడీపీ మండల అధ్యక్షులు కల్లూరు బాస్కర్ రెడ్డి,పవన్ కుమార్ రెడ్డి, పాలగిరి సుదర్శన్, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# రైతన్నా.! మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**రామాపురం మన జనప్రగతి మార్చి 16:–**అన్నమయ్య జిల్లా రామాపురం మండలం,నల్లగుట్టపల్లి బీసీ కాలనీలో నిర్వహించిన "రైతన్నా! మీకోసం" కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...రైతుల సంక్షేమం మరియు వ్యవసాయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న పంచసూత్రాలపై రైతులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా మంత్రి గ్రామంలో ఇంటింటికి తిరిగి రైతులను కలిసి అన్నదాత సుఖీభవ పథకం కింద అందుతున్న నిధుల గురించి ఆరా తీశారు.రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలు పూర్తిగా చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు ప్రకృతి పరిస్థితులు ఎలా ఉన్నా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమని మంత్రి తెలిపారు రైతుల ఆదాయం పెంచేందుకు మరియు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం రమేష్ రెడ్డి సూరమ్ శివారెడ్డి పట్టాభి రెడ్డి శంకర్ రెడ్డి శ్రీనివాసులు గుర్రంకొండ శివారెడ్డి సుబ్బరాయుడు అధికారులు, రైతులు మరియు పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాము కాటుకు రైతు మృతి..



**వేంపల్లె మన జనప్రగతి మార్చి 16:–** వేంపల్లె మండలం లోని బక్కన్నగారిపల్లెలో పాము కాటు వేయడంతో పి. మహేందర్ (35) మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని బక్కన్న గారిపల్లె గ్రామానికి చెందిన మహేందర్ తన నిమ్మ తోటలోకి ఈ నెల 11 వ తేదిన వెళ్లడం జరిగింది. నిమ్మ తోటలోకి వెళ్లినప్పుడు పాము కాటుకు గురి కావడంతో పుట్టపర్తిలో ఆసుపత్రిలో చికిత్స చేయించడంతో పాటు నాటు వైద్యం చేయించినట్లు బంధువులు తెలిపారు. అయితే పరిస్థితి విషమించి ఆదివారం సాయంత్రం మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తిని పోస్టు మార్టం కోసం వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య పుష్పవతితో పాటు ఇద్దరు బిడ్డలు ఉన్నారు. బంధువుల పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చిట్వేలిలో ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు



**చిట్వేలి మన జనప్రగతి మార్చి 16:–**చిట్వేలి లో పోలీసుల పహారాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా మొదటి రోజు ముగిశాయి. చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడు పరీక్ష కేంద్రాలలో 513 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఉదయం 9:30 గంటలకు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం అయ్యాయి. చిట్వేలి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ ప్రతి పరీక్ష కేంద్రానికి వెళ్లి పరీక్షా కేంద్రాలలోనికి ఇతరులను ప్రవేశపెట్టరాదని ఇన్విజులేటర్లకు సూచించారు. విద్యార్థులకు త్రాగునీరు అవసరమైనప్పుడు త్రాగునీరు సరఫరా చేసే వారిని పరీక్ష కేంద్రంలోకి ప్రవేశించకుండా విద్యార్థులను పరీక్ష కేంద్రం బయటకు పంపి మంచినీరు అందజేయాలని సూచించారు. ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖ, వైద్య శాఖ పర్యవేక్షణలో ప్రశాంతంగా పరీక్షలు ముగిశాయి. పరీక్షా కేంద్రం లోపల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ఇన్విజిలేటర్ల పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలు జరిగే సమయంలో పాఠశాలకు చుట్టుప్రక్కల ఇతరులు ఎవరైనా వస్తే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఇద్దరు పోలీసులను ఏర్పాటు చేశారు. వైద్య శాఖ తరపున ప్రతి కేంద్రం వద్ద ఇద్దరు ఏఎన్ఎం లను ఏర్పాటు చేశారు.

8

మన
# జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

17 -03-2026

## పీలేరు యోగా గురువు డాక్టర్ లక్ష్మికి అంతర్జాతీయ సత్కారం

- ‘ఉమెన్ హెల్త్ ఐకాన్ అవార్డు-2026’ అందజేత
- యోగ,ఆయుర్వేదం-నేచురోపతి సేవలకు గుర్తింపు



**పీలేరు మన జనప్రగతి మార్చి 16:-**యోగ, ఆయుర్వేదం మరియు నేచురోపతి రంగాల్లో సేవలందిస్తున్న పీలేరు యోగా గురువు డాక్టర్ పి.వి.ఎస్. లక్ష్మికి ప్రతిష్టాత్మకమైన ‘ఉమెన్ హెల్త్ ఐకాన్ అవార్డు2026’ లభించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంటర్నేషనల్ నేచురోపతి ఆర్గనైజేషన్ (ఐఎన్ఓ) జాతీయ అధ్యక్షుడు అనంత్ బిరాదార్ ఈ అవార్డును ఆమెకు ప్రదానం చేశారు.గత 15 సంవత్సరాలుగా ఐఎన్ఓ సంస్థకు అనుబంధంగా యోగ, నేచురోపతి రంగాల్లో సేవలందిస్తున్న డాక్టర్ లక్ష్మి గత పాతికేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా యోగ,ఆయుర్వేదం మరియు సహజ వైద్య విధానాల ప్రాచుర్యానికి కృషి చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె మహిళా పతాంజలి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా,అలాగే ఐఎన్ఓ ఆంధ్రప్రదేశ్‌తెలంగాణ రాష్ట్రాల కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.పీలేరు మరియు పరిసర ప్రాంతాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు యోగ శిక్షణ అందిస్తూ వారి శారీరక, మానసిక ఆరోగ్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. తాను నిర్వహిస్తున్న శ్రీ దివ్య యోగ విద్యాలయం ద్వారా ప్రతిరోజూ యోగ శిక్షణా తరగతులు నిర్వహిస్తూ ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందిస్తున్నారు.భవిష్యత్తులో మరింత విస్తృతంగా ఆరోగ్య సేవలు అందించాలని సంకల్పం వ్యక్తం చేసిన ఆమె,యోగ సేవా కార్యక్రమాల్లో సహకారం అందిస్తున్న తన భర్త డాక్టర్ రాయల సుధాకర రాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు కావాలి

- వైవీయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్



**కడప మన జనప్రగతి మార్చి 16:-** నానో పదార్థాల పరిశోధనల సామర్థ్యాలను పెంపొందించడానికి పరిశోధకులు,శాస్త్రవేత్తలు,పరిశ్రమ నిపుణుల మధ్య విజ్ఞాన భాగస్వామ్యం మరియు పరస్పర సహకారం అవసరమని వైవీయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ తెలిపారు. సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందన్నారు.కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో సోమవారం “సైన్స్ అండ్ టెక్నాలజీ కోసం నానో మెటీరియల్స్,డివైజెస్,టెక్నాలజీస్” అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో నిపుణులు,పరిశోధకులు పాల్గొన్నారు. పరిశోధకుల మధ్య నెట్‌వర్కింగ్‌కు ఒక వేదిక కల్పించడం ఈ సదస్సు ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.శాస్త్ర సాంకేతిక రంగాలు రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో పరిశోధకులు కూడా కొత్త పరిజ్ఞానాన్ని అలవర్చుకుని ముందుకు సాగాలని సూచించారు. వివిధ అంశాలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో విక్రమ్ సింహపురి యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాస్‌రావు, కాలేజియేట్ ఎడ్యుకేషన్ ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కే. జ్ఞానేశ్వర్ తదితరులు ప్రసంగించారు.ముఖ్య వక్తలుగా వరంగల్ ఎన్ఐటీకి చెందిన ఆచార్య డి.హరనాథ్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆర్‌వీఎస్ఎస్ఎన్ రవికుమార్,సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ జమ్మూకు చెందిన ప్రొఫెసర్ బాలాజీ రావు పాల్గొన్నారు.సమావేశ కన్వీనర్ డాక్టర్ బి. సుధాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. రమేష్, డీబీటీ స్టార్ కోఆర్డినేటర్ డాక్టర్ వై. సావిత్రి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సి. నాగేశ్వరరాజు,భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.బయపురెడ్డి, ప్రొఫెసర్లు, లెక్చరర్లు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, పీజీ మరియు యూజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలి:కలెక్టర్ నిశాంత్ కుమార్

మదనపల్లి కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక.

ప్రజల నుంచి 346 అర్జీలు స్వీకరణ.

పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు.



**మదనపల్లి మన జనప్రగతి మార్చి 16:-** మదనపల్లి కలెక్టరేట్‌లోని కోర్టు హాలులో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా పీజీఆర్ఎస్‌పై సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి శాఖ తమ పరిధిలోని అర్జీలపై ఆడిట్ నిర్వహించి త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు.డివిజన్, నియోజకవర్గ,మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని గ్రామాలను పర్యటిస్తూ ప్రజల సమస్యల ను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు.ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మధుసూదన్ రావు, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,ఏడి సర్వే భరత్ కుమార్, జీఎస్‌డబ్ల్యూఎస్ లక్ష్మీపతి,డ్వామా పీడీ వెంకటరత్నం తదితర అధికారులు పాల్గొన్నారు. మొత్తం 346 అర్జీలు స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## పేద ముస్లిం కుటుంబాలకు మున్సిపల్ చైర్మన్ రంజాన్ తోఫా పంపిణీ



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి మార్చి 16:** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని స్థానిక మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ముస్లిం సోదరులకు అండగా నిలిచారు.స్థానిక జామియా మసీద్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేద ముస్లిం కుటుంబాలకు ఆయన సొంత నిధులతో ‘రంజాన్ తోఫా‘ (నిత్యవసర సరుకులు) పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముస్లిం నాయకులు నూరుల్లా మాట్లాడుతూ చైర్మన్ వరప్రసాద్ గత ఆరు ఏళ్లుగా ప్రతి ఏటా రంజాన్ మాసంలో తన సొంత ఖర్చులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు.పేద ముస్లిం కుటుంబాలు పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఆయన చేస్తున్న ఈ కృషి అభినందనీయమని పేర్కొన్నారు.రంజాన్ తోఫా పంపిణీ చేయడానికి విచ్చేసిన చైర్మన్ వరప్రసాద్‌కు ముస్లిం పెద్దలు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. జామీఇమాం దుశ్శాలువాతో ఆయనను ఘనంగా సత్కరించారు.అనంతరం మౌలానా ముహమ్మద్ ఆరిషా నేతృత్వంలో ముస్లిం సోదరులు ఆయన క్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు (దువా)చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు నూరుల్లా, కౌన్సిలర్లు ఖాదర్ బాషా, పార్నపల్లి కిషోర్,మస్తాన్,షఫీ వైఎస్‌ఆర్సిపి కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కరాటే ఇన్‌స్ట్రక్టర్లకు యోగ్యతా పత్రాలు ప్రదానం




**కర్నూలు మన జనప్రగతి మార్చి 16:-** సౌత్ ఇండియా స్థాయిలో జెన్సిటీరియో కరాటే డో ఇన్‌స్ట్రక్టర్లకు యోగ్యతా పత్రాలను జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు ప్రదానం చేశారు. నగరంలోని కిడ్స్ వరల్డ్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కరాటేలో ఐదారు సంవత్సరాలుగా కఠిన సాధన చేసి బ్లాక్ బెల్ట్ సాధించిన వారిని ఇన్‌స్ట్రక్టర్లుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి యోగ్యతా పత్రాలు అందజేయడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. కరాటే క్రీడను ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ గుర్తించినప్పటికీ,దేశంలో కరాటే ఫెడరేషన్ల మధ్య ఉన్న వివాదాల కారణంగా గుర్తింపు ప్రక్రియలో అంతరాయం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారుల భవిష్యత్తు దృష్ట్యా ఈ వివాదాలు త్వరగా పరిష్కారమవాలని కోరారు.కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్,తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చిన ఇన్‌స్ట్రక్టర్లు యోగ్యతా పత్రాలు అందుకుని ఆనందం వ్యక్తం చేశారు. బ్లాక్ బెల్ట్ సాధించిన వారికి భవిష్యత్తులో ఇన్‌స్ట్రక్టర్ స్థానం పొందే అవకాశాలు ఉంటాయని రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు కోల ప్రతాప్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణకు చెందిన యామిని, ప్రసాద్, శ్రీహరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరజీ పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

రాయచోటిలో విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన మంత్రి



**రాయచోటి మన జనప్రగతి మార్చి 16:-** భాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాయచోటి పట్టణంలోని డైట్ కళాశాల ఎదురుగా ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ...తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు గారి త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆయన త్యాగం ఫలితంగానే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు.పొట్టి శ్రీరాములు గారి ఆశయాలు, త్యాగస్ఫూర్తి తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు.

## వేంపల్లిలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**వేంపల్లె మన జనప్రగతి మార్చి 16:-** ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు 58 రోజుల పాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి అమరజీవి అయిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని వేంపల్లె అవోపా అధ్యక్షులు బైరిశెట్టి వెంకట సునీల్ కుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తోటంశెట్టి చంద్రశేఖర్ లు పేర్కొన్నారు.వేంపల్లెలో ఆర్యవైశ్య అఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా వేంపల్లెలోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పొట్టి శ్రీరాములు అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా అవోపా అధ్యక్షులు బైరిశెట్టి వెంకట సునీల్ కుమార్ మాట్లాడుతూతెలుగు భాష మాట్లాడే వారికోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరుడైన సందర్భంగా మరియు ఆయన చేసిన దీక్షకు గుర్తుగా నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.ఆర్యవైశ్య ముద్దుబిడ్డ పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగం అపూర్వమని ఆయన సేవలను స్మరించుకున్నారు. మహాత్మాగాంధీ జాతిపిత కాగా పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర తెలుగుజాతి పిత అని అన్నారు.ఈ కార్యక్రమంలో అవోపా మహిళా విభాగ్ ఉపాధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి,కార్యవర్గ సభ్యులు మరియు అవోపా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మెరుగైన విద్యకు వైవియూ సరోవరం: ప్రొఫెసర్ డా.ఈశ్వర్ రెడ్డి



**వేంపల్లె మన జనప్రగతి మార్చి 16:-** మెరుగైన ఉన్నత విద్యకు యోగి వేమన యూనివర్సిటీ(వైవియూ) ఒక సరోవరం వంటిదని ప్రొఫెసర్ డా.ఈశ్వర్ రెడ్డి వెల్లడించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటైన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల యువత ను దృష్టిలో ఉంచుకుని అందరికీ అందుబాటులో ఉండేలా వైవియూ ని ఏర్పాటు చేశారన్నారు. సెల్‌ఫోన్, సోషల్ మీడియా, ప్రేమ పేరుతో జరిగే ఆకర్షణలు జీవిత లక్ష్యాలను నీరుగార్చుతాయని, విలువైన సమయాన్ని లక్ష్యసాధనకు సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు గంగాధర్, నాగలక్ష్మిదేవి, మాధవరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లిలో నిరుపేదలకు బట్టల పంపిణీ

- వృద్ధులకు,మహిళలకు బట్టలు పంపిణీ చేసిన పులివెందుల జడ్పీటిసి మారెడ్డి లతారెడ్డి



**వేంపల్లె మన జనప్రగతి మార్చి 16:-** వేంపల్లి మండల మైనార్టీ కన్వీనర్ తెలంగాణవల్లి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా పేద కుటుంబ వాళ్లకు తన శక్తి వరకు మహిళలకు వృద్ధులకి చీరలు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా పులివెందుల నియోజకవర్గం ఇన్చార్జి మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ( బీటెక్ రవి), సతీమణి పులివెందుల జడ్పిటి సి మారెడ్డి లతా రెడ్డి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేసారు. అలాగే మండల కన్వీనర్ రామ మునిరెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది, వేంపల్లి మండల పరిశీలికుడు అజ్జుగుట్టు రఘునాథ్ రెడ్డి చేతుల మీదగా సీఎం రిలీఫ్ ఫండ్ ను కులాయిబి అనే మహిళ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నమండెం మండలంలో నేడు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పర్యటన



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి మార్చి 16:-** రాయచోటి నియోజకవర్గ అభివృద్ధి పనుల పర్యవేక్షణలో భాగంగా రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం చిన్నమండెం మండలంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.కార్యక్రమ వివరాల ప్రకారం ఉదయం 9:30 గంటలకు చిన్నర్సుపల్లి గ్రామంలో ₹25 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తారు. అనంతరం ఉదయం 10:00 గంటలకు చిన్నమండెం బస్టాండ్ వద్ద ₹30 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారు. తరువాత ఉదయం 10:30 గంటలకు సి. పోలిమేరపల్లి గ్రామంలో ₹40 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి, ఉదయం 11:00 గంటలకు మల్లూరు కస్పా గ్రామంలో ₹60 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమాలకు సంబంధిత అధికారులు, బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జులు, మండల పార్టీ మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు, టిడిపి ముఖ్య నాయకులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. అనంతరం మంత్రి స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉంటారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174